RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:13 THURSDAY , JUNE 4,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :13 గురువారం, జూన్ 4, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగు పై దృష్టి పెట్టాలి....



- రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఆయిల్ పామ్, ఉద్యాన పంటలే రైతుల భవిష్యత్‌కు భరోసా..
- ప్రత్యామ్నాయ పంటల సాగు, నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి..
- ఖరీఫ్ సాగు ప్రణాళిక పై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల..

# సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా పౌలస్ మషాటిలే బృందం సమావేశమైంది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ భేటీలో ఇరుపక్షాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలపై ప్రధానంగా చర్చించారు. సమాచార సాంకేతికత (ఐటీ), ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారం పై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా కంపెనీలకు, పారిశ్రామిక వేత్తలకు పూర్తి మద్దతు ఇస్తామని - మిగతా2లో



## పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు..
# చమురు ధరలకు రెక్కలు!

తెలంగాణ పత్రిక ప్రతినిధి


అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఘర్షణలు తీవ్రరూపం దాలుస్తూనే ఉన్నాయి. కువైట్‌లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇటీవల క్షిపణి దాడులు జరగ్గా.. వాటికి తామే బాధ్యులమని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ తాజాగా ప్రకటించింది. ఇరాన్‌లోని ఖేష్మ్ ద్వీపం పై ఇటీవల అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా ఈ చర్యలు - మిగతా2లో



## 12.5 శాతం సుంకం తప్పదన్న ట్రంప్..
# స్పందించిన భారత్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

సుంకాల విధింపు పై వెనక్కు తగ్గని డొనాల్డ్ ట్రంప్ మరో కొత్త అస్త్రాన్ని తెర పైకి తెచ్చారు. ఈసారి యూఎస్ ట్రేడ్ యాక్ట్ -1974 సెక్షన్ 301ను ప్రయోగించారు. కార్మికుల వెట్టి చాకిరీతో ఉత్పత్తి చేసే వస్తువుల - మిగతా2లో



## తెలంగాణ ఎన్నారైలకు అలర్ట్: ఓటర్ ఐడీకి మొబైల్ నంబర్ లింక్ తప్పనిసరి!

తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్ సహా తెలంగాణకు చెందిన ప్రవాస భారతీయులు (ఎన్నారైలు) తమ ఓటర్ ఐడీకి మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా లింక్ చేసుకోవాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. జూన్ 15 నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) నేపథ్యంలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించింది. - మిగతా2లో




## తెలంగాణలో పెరగనున్న భూముల విలువలు..
# జూన్ 5 నుంచి కొత్త రేట్లు!



## ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌ల పై సుప్రీం కోర్టు సంచలన తీర్పు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌ల పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరి ంచింది. నైపుణ్యంతో కూడిన ఆటలైనా సరే.. డబ్బులు పెట్టి బెట్టింగ్ కాస్తే రాజ్యాంగ రక్షణ ఉండదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధిస్తూ తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు - మిగతా2లో



## రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలి:
# అద్దంకి దయాకర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మాజీ మంత్రి హరీష్‌రావుతో రాజకీయంగా ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తించారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. సీఎల్పీ మీడియా హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు రాజకీయ అంశాలపై స్పందించారు. - మిగతా2లో



## పవన్ వ్యాఖ్యల పై కేటీఆర్ కౌంటర్..
## ప్రాంతీయ వాదం పై రాజకీయ దుమారం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన "ప్రాంతీయవాదం ఉగ్రవాదం కంటే ప్రమాదకరం" అనే వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు తీవ్రంగా స్పందించారు. ప్రాంతీయ హక్కుల కోసం జరిగిన ఉద్యమాలను ప్రాంతీయవాదంగా ఎలా అభివర్ణిస్తారని ప్రశ్నించారు. - మిగతా2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా కంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) హైదరాబాద్ కేంద్రంగా మారిందని, ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దక్షిణాఫ్రికా ప్రతినిధి బృందాన్ని సీఎం ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహ కూడా పాల్గొన్నారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య చారిత్రక బంధం ఉందని డిప్యూటీ ప్రెసిడెంట్ మషాటిలే గుర్తుచేశారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ద్వారా తెలంగాణ కంపెనీలకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా ఫార్మా రంగంలో స్థానికంగా ఉత్పత్తి భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు.

## 12.5 శాతం సుంకం తప్పదన్న ట్రంప్.. స్పందించిన భారత్

-మొదటిపేజీ తరువాయి

కార్మికుల వెట్టి చాకిరీతో ఉత్పత్తి చేసే వస్తువుల దిగుమతులను అడ్డుకునే నిబంధనలను సరిగా అమలు చేయని దేశాల పై 12.5 శాతం సుంకాన్ని విధించాలని ప్రతిపాదించారు. ఈ నిబంధనలు సరిగా లేని 60 దేశాల (భారత్ సహా) నుంచి అమెరికాకు దిగుమతయ్యే వస్తువులపై 12.5 శాతం సుంకం విధిస్తామని చెప్పారు. ఈ పరిణామంపై భారత్ తాజాగా స్పందించింది. అమెరికాతో చర్చలు జరుపుతున్నామని చెప్పింది. సుంకాలతో పాటు ఇతర అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయని భారత్ పేర్కొంది. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందానికి సంబంధించిన చర్చలు కూడా జరుగుతున్నాయని చెప్పింది. ఈ మేరకు వాణిజ్య శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 7 నాటి సంయుక్త ప్రకటన ప్రకారం ఇరు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయని చెప్పింది. ప్రభుత్వ వర్గాల ప్రకారం, సెక్షన్ 301 సుంకానికి సంబంధించి అమెరికా వాణిజ్య ప్రతినిధి ఇప్పటికే పలు దేశాల పరిస్థితులను పరిశీలించారు. అయితే, ఈ సెక్షన్ పరిధిలోని కొన్ని భారత ఉత్పత్తులపై ఇప్పటికే అమెరికా మరో చట్టంలోని సెక్షన్ 232 కింద సుంకం విధిస్తోంది. దీంతో, వీటిపై మరోసారి సుంకం విధించే అవకాశం ఉండదు. ఇక వస్త్ర పరిశ్రమకు సంబంధించి మినహాయింపుల కోసం మరో వ్యవస్థ ఏర్పాటుపై కూడా చర్చలు జరుగుతున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రతిపాదన ప్రకారం, అమెరికా దిగుమతి చేసుకునే వస్త్రాల్లో కొన్నింటిపై తక్కువ సుంకం విధించే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రతిపాదనపై ఇంకా చర్చలు జరుగుతున్నాయని కూడా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఈ అంశాలపై సంబంధిత వ్యక్తులు, సంస్థలు తమ అభిప్రాయాలను జూన్ 22 వరకూ అమెరికాతో పంచుకునే అవకాశం ఉంది. అనంతరం అమెరికా వాణిజ్య ప్రతినిధి మరోసారి ఈ అంశాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటారు.

## తెలంగాణ ఎన్నారైలకు అలర్ట్: ఓటర్ ఐడీకి మొబైల్ నంబర్ లింక్ తప్పనిసరి!

-మొదటిపేజీ తరువాయి

ఓటర్ల జాబితాలో చేరడంలో ఇబ్బందులు ఎదురవుతాయని అధికారులు తెలిపారు. ఎన్నారైలు తమ మొబైల్ నంబర్‌ను లింక్ చేయడానికి ఈసీఐ అధికారిక పోర్టల్ voters.eci.gov.in ను సందర్శించాలి. అక్కడ ఫారం 8 (ప్రస్తుత ఓటర్ల జాబితాలో వివరాల సవరణ)ను పూర్తి చేయాలి. మొబైల్ నంబర్ నమోదు చేశాక వచ్చే ఓటీపీతో ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా, ఓటర్ ఐడీ కార్డులో ఉన్న పేరు, ఆధార్ కార్డులో ఉన్న పేరు ఒకేలా ఉండటం తప్పనిసరి అని, ఫారం సమర్పించేటప్పుడు ఆధార్ అథెంటికేషన్ అవసరమని అధికారులు నొక్కిచెప్పారు. తెలంగాణలో జరగనున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్‌ను రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. దీని ప్రకారం, జూన్ 15 నుంచి 24 వరకు ఓటర్ల జాబితా రూపకల్పన, జూన్ 25 నుంచి జూలై 24 వరకు క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతుంది. అభ్యంతరాలను ఆగస్టు 30 వరకు స్వీకరించి, అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ, తమ ఓటు హక్కును కాపాడుకోవాలనుకునే ప్రవాస భారతీయులకు ఈ ప్రక్రియ చాలా కీలకం. నిర్ణీత గడువులోగా తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవడం ద్వారా వారు తమ రాష్ట్రంలోని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములుగా కొనసాగవచ్చు.

## ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌ల పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

-మొదటిపేజీ తరువాయి

దీంతో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులకు, గేమింగ్ కంపెనీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆన్‌లైన్ రమ్మీ, పోకర్ వంటి యాప్‌లలో డబ్బులు పందెంగా పెట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వాల నిషేధ చట్టాలను కొట్టివేస్తూ మద్రాస్, కర్ణాటక హైకోర్టులు ఇచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు సమర్థించింది. రాజ్యాంగం ప్రకారం బెట్టింగ్, జూదం అంశాలపై చట్టాలు చేసే సర్వాధికారాలు రాష్ట్రాలకే ఉన్నాయని స్పష్టం చేసింది. ఆట ఆడటానికి నైపుణ్యం అవసరమైనప్పటికీ, దానిపై డబ్బుల పందేలు కాస్తే అది జూదం కిందకే వస్తుందని న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఆన్‌లైన్ వ్యసనాల వల్ల యువత అప్పులపాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్న సామాజిక పరిస్థితులను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. సమాజ హితం, శాంతిభద్రతల దృష్ట్యా ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై నిషేధం విధించడం సరైనదేనని న్యాయస్థానం సమర్థించింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమమైంది. జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం నుంచి ఈ చరిత్రాత్మక తీర్పు వెలువడింది.

## వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగు పై దృష్టి పెట్టాలి

-మొదటిపేజీ తరువాయి

వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం తో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, వైరా, సత్తుపల్లి ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత వాతావరణ శాఖతో పాటు పలు అంతర్జాతీయ వాతావరణ సంస్థలు ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు. జిల్లాలోని జలాశయాల్లో ప్రస్తుతం ఉన్న డెడ్ స్టోరేజ్ నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం మాత్రమే వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామని, పచ్చి రొట్టె విత్తనాలను సబ్సిడీపై అందజేయనున్నట్లు పేర్కొన్నారు. తక్కువ నీటి అవసరమయ్యే పంటలను రైతులు సాగు చేయాలని సూచించిన మంత్రి ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతులు సాగు చేసే ప్రత్యామ్నాయ పంటల కొనుగోళ్లను కూడా ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని, మార్కెటింగ్ పరంగా పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. దేశం లోని అనేక రాష్ట్రాలు మొక్కజొన్న, జొన్న, పొద్దు తిరుగుడు, సోయాబీన్ వంటి పంటలను కొనుగోలు చేయకపోయినా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు, సోయాబీన్‌తో పాటు 65 లక్షల టన్నుల వరిని కొనుగోలు చేసిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కొంత ఆలస్యం జరగడానికి డీజిల్ కొరత, బంగ్లాదేశ్ పరిస్థితుల కారణంగా గన్నీ బ్యాగుల సరఫరాలో అంతరాయం, పశ్చిమ బెంగాల్ ఎన్నికల కారణంగా హమాలీల కొరత, లోడింగ్-అన్‌లోడింగ్ సమస్యలు వంటి పలు కారణాలు ఉన్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం గిడ్డంగుల సామర్థ్యాలను పెంచకపోవడం, పాత నిల్వల సమస్యలు కూడా ప్రభావం చూపాయని తెలిపారు. అయినప్పటికీ రైతుల ప్రయోజనాలను కాపాడటంలో తెలంగాణ ప్రభుత్వం విజయవంతమైందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఉద్యాన పంటలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనె గింజల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. దేశం ఇప్పటికీ వంటనూనెలు, పప్పుధాన్యాలు, కూరగాయల కోసం విదేశాలపై ఆధార పడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, కల్లూరు ఫ్యాక్టరీ ఈ ఏడాదిలోనే ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలకు ఆయిల్ పామ్ సాగును విస్తరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. ప్రపంచ మార్కెట్ పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రైతులపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. దేశంలో పత్తి సాగు పెద్దఎత్తున జరుగుతున్నప్పటికీ విదేశాల నుంచి పత్తి దిగుమతులు చేయడం రైతులకు నష్టం కలిగిస్తోందన్నారు. అలాగే ఆయిల్ పామ్ దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించడం వల్ల దేశీయ రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. దిగుమతి సుంకాలను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ స్పందన లేదన్నారు. పురుగుమందుల అధిక వినియోగం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో భారత వ్యవసాయ ఉత్పత్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తుల ద్వారా మాత్రమే ప్రపంచ మార్కెట్లలో పోటీ పడగలమన్నారు. రైతులు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సహజ వ్యవసాయ పద్ధతులు, నానో యూరియా వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. రామగుండం ఎరువుల కర్మాగారం తరచూ ఉత్పత్తి నిలిపివేయడం, కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ఖమ్మం జిల్లా ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తెలిపారు. ఇందుకు జిల్లా కలెక్టర్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. జిల్లాలో అనేకసార్లు అవగాహన కల్పించినప్పటికీ కొంతమంది రైతులు వరి కొయ్యలు, పంట అవశేషాలను కాల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పక్కనే ఉన్న పంటలు, తోటలకు నష్టం వాటిల్లడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో ప్రాణనష్టం కూడా సంభవించిందన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు.. చమురు ధరలకు రెక్కలు!

-మొదటిపేజీ తరువాయి

ఈ చర్యలు చేపట్టినట్లు టెహ్రాన్ పేర్కొంది. తమ వాయుసేన బలగాలు.. అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులతో దాడులు జరిపినట్టు ఐఆర్‌జీసీ వెల్లడించింది. తమ దేశంపై ఎలాంటి చర్యలకు దిగినా బలమైన ప్రతి దాడులుంటాయని ఇరాన్ సైన్యం వాషింగ్టన్‌ను హెచ్చరించింది. అయితే.. ఇరాన్ చేపట్టిన దాడులతో తమకు పెద్ద నష్టమేమీ జరగలేదని అమెరికా, కువైట్ దేశాలు తెలిపాయి. ఇరాన్ నుంచి దూసుకొస్తున్న క్షిపణులు, డ్రోన్‌లను తమ వాయుసేన అడ్డుకుందని కువైట్ పేర్కొంది. అలాగే.. ఇరాన్ క్షిపణుల్లో ఏ ఒక్కటీ తమను చేరలేదని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లలేదని స్పష్టం చేసింది. మరోవైపు.. ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య ఘర్షణలూ మరింత తీవ్రమయ్యాయి. దక్షిణ లెబనాన్‌లోని అల్-మర్వానియేపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇద్దరు పిల్లలు సహా ఆరుగురు మృతిచెందినట్టు సమాచారం. ప్రతిగా సరిహద్దు సమీపంలో హెజ్‌బొల్లా చేపట్టిన డ్రోన్ దాడిలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు గాయపడ్డారు. కాగా.. ప్రపంచంలో ప్రధాన చమురు రవాణా మార్గాలలో ఒకటైన హోర్ముజ్ జలసంధి.. ఈ సంక్షోభానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ నేపథ్యంలో అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో స్పందిస్తూ.. ఇరాన్‌తో జరుగుతున్న చర్చలు టెహ్రాన్ అణు కార్యక్రమానికి సంబంధించినవి మాత్రమేనని, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి కాదన్నారు. మరోవైపు.. ఈ జలమార్గంలో సుదీర్ఘ అంతరాయంతో ప్రపంచ చమురు దిగుమతి వ్యయాలు 20 బిలియన్ డాలర్లకు పెరగొచ్చని, ఫలితంగా పేద దేశాలు మరింత నష్టపోతాయని ఐక్యరాజ్యసమితి వాణిజ్య, అభివృద్ధి సంస్థ హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. గల్ఫ్‌లో పెరుగుతున్న అనిశ్చితి కారణంగా చమురు ధరలు మరోసారి ఎగబాకాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 97 డాలర్లకు పైగా పెరగగా, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ బ్యారెల్‌కు 95 డాలర్లకు చేరువైంది. ఈ ఉద్రిక్తతలు ఇంకా పెరిగితే ప్రపంచ ఇంధన సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశముందని వ్యాపార రంగాలు ఆందోళన చెందుతున్నాయి.

## తెలంగాణలో పెరగనున్న భూముల విలువలు.. జూన్ 5 నుంచి కొత్త రేట్లు!

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల కొనుగోళ్లు మరింత భారం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలను జూన్ 5వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ప్రకటించారు. వాస్తవ మార్కెట్ పరిస్థితులకు, ప్రభుత్వ విలువలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సవరణ కోసం ప్రభుత్వం శాస్త్రీయమైన, పారదర్శకమైన విధానాన్ని అనుసరించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో క్షేత్రస్థాయి అధ్యయనాలు, రిజిస్ట్రేషన్ల డేటా విశ్లేషణ, నిపుణుల కమిటీల సూచనలను పరిగణనలోకి తీసుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పారిశ్రామిక వృద్ధి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని డిమాండ్‌ను ఆధారంగా చేసుకుని కొత్త విలువలను నిర్ధారించారు. కొత్త విధానం ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్లలోని అన్ని అంతస్తులకు ఒకే రకమైన విలువను వర్తింపజేయనున్నారు. ఇప్పటికే అధిక విలువలు ఉన్నచోట్ల ఎలాంటి పెంపు ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ సహా కీలక ప్రాంతాల్లో వ్యవసాయ భూములు, నివాస ప్లాట్లు, ఫ్లాట్లకు కొత్త కనీస ధరలను నిర్ణయించారు. ఈ సవరణ ఫలితంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఇది ఆస్తి కొనుగోలుదారులపై, పెట్టుబడిదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలి: అద్దంకి దయాకర్

-మొదటిపేజీ తరువాయి

హరీష్‌రావుతో కేటీఆర్ చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని, బీఆర్ఎస్‌లో నాయకత్వ సంక్షోభం నెలకొందని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కూడా అద్దంకి దయాకర్ విమర్శలు చేశారు. పదవుల కోసం త్యాగాలు చేశానని చెప్పే కేసీఆర్, ప్రతిపక్ష నాయకుడి హోదాకు రాజీనామా చేయాలన్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై వస్తున్న విమర్శలను ఖండించిన ఆయన, భవిష్యత్తు లేని నాయకులకే ఫ్యూచర్ సిటీపై భయం పట్టుకుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం టాప్-100 కంపెనీలను ఫ్యూచర్ సిటీకి తీసుకొచ్చే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అలాగే మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంపై కేటీఆర్‌కు పూర్తి అవగాహన లేదని, అవసరమైతే దానిపై ప్రత్యేకంగా క్లాస్ చెబుతామని ఎద్దేవా చేశారు. బీజేపీ నాయకత్వంపై సొంత పార్టీ నేతలకే నమ్మకం లేదన్న అద్దంకి దయాకర్, ప్రజలు మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. రెచ్చగొట్టే రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని ప్రయత్నించ వద్దని ప్రతిపక్షాలకు అద్దంకి దయాకర్ సూచించారు.

## పవన్ వ్యాఖ్యల పై కేటీఆర్ కౌంటర్..ప్రాంతీయ వాదం పై రాజకీయ దుమారం

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారని గుర్తుచేస్తూ,అది కూడా ప్రాంతీయవాదమేనా అని నిలదీశారు.అలాగే తెలంగాణకు రావాల్సిన పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయనే విమర్శలను ప్రస్తావిస్తూ, "జాతీయవాదం" పేరుతో ఆర్థికంగా ఒక రాష్ట్రానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం సరైందేనా అని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల గుజరాత్‌కు అధిక ప్రాధాన్యం లభిస్తోందన్న ఆరోపణలను పరోక్షంగా ప్రస్తావిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రధానిగానే వ్యవహరించాలా లేక ఒక రాష్ట్రానికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలా అనే అంశంపై పవన్ కళ్యాణ్ సమాధానం ఇస్తారా అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారితీశాయి.ఒకవైపు ప్రాంతీయ హక్కులు,స్వాభిమాన ఉద్యమాలను సమర్థించే వర్గాలు కేటీఆర్ అభిప్రాయాలకు మద్దతు తెలుపుతుండగా,మరోవైపు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల సందర్భాన్ని వక్రీకరించారని జనసేన శ్రేణులు వాదిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ప్రాంతీయత,జాతీయత,అభివృద్ధి, పెట్టుబడుల పంపిణీ వంటి అంశాలపై రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ రాజకీయాల్లో ఈ అంశం రానున్న రోజుల్లో మరింత ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు సైతం భావిస్తున్నారు.

# దోమకొండకు మొబైల్ ఎక్సరే యూనిట్ మంజూరు

-ప్రభుత్వ సలహాదారు షబీర్ అలీ సహకారంతో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా దోమకొండకు మిషన్ మంజూర

-దోమకొండ సర్పంచ్ ఐరెని నరసయ్య

కామారెడ్డి, జూన్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దృష్టికి దోమకొండ బీడీ కార్మికులు విషయాన్ని తీసుకెళ్లగా స్పందించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి దోమకొండకు మొబైల్ ఎక్రే యూనిట్ను మంజూరు చేయించినట్లు దోమకొండ సర్పంచ్ ఐరేణి నరసయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



దోమకొండలో బీడీ కార్మికులు ఎక్కువగా ఉన్నందున వారి ఆరోగ్యదృష్ట కార్మికులకు పరీక్షలు నిర్వహించేందుకు కామారెడ్డి జిల్లాలోని దోమకొండకు మొబైల్ ఎక్రే యూనిట్ ను అందజేసినట్లు తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీలో బురుజు శివరాం మందిర్ కాలనీలకు సంబంధించినటువంటి మహిళలు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గురువారం మార్కండేయ వద్ద ఊరడమ్మ కురుమ కుమ్మరివాడ లింగం సుభాష్ వద్ద గల కాలనీలా బీడీ కార్మికులు మార్కండేయ ఆలయం వద్దకు చేరుకొని పరీక్షలు చేయించుకోవాలన్నారు. చాతి తెమడ తో పాటు 12 రకాల పరీక్షలను మెడికల్ సిబ్బంది నిర్వహిస్తారని అవసరమైన వారికి కామారెడ్డి లోని మెడికల్ కళాశాలకు తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందజేస్తారని సర్పంచ్ నరసయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే దోమకొండకు మొట్టమొదటిసారిగా మొబైల్ ఎక్సరే యూనిట్ను మంజూరు చేయించినందుకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మంత్రి సీతక్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహకు కృతజ్ఞతలు తెలిపారు. దోమకొండ గ్రామ ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

-ఏడుపాయల్లో కాంటారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు

-భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

పాపన్నపేట, జూన్ 03:(తెలంగాణ పత్రిక)


మాజీ మంత్రి బారాస ట్రిపుల్ షూటర్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు బుధవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో హరీష్ రావు పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజగోపురం వద్ద కేక్




కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంటారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. కన్నీరు ఎక్కడ ఉంటే తన్నీరు అక్కడ ఉండి ప్రజల కన్నీరు తుడుస్తానన్నారు. తెలంగాణలో హరీష్ రావు ఓ బ్రాండ్ అని కొనియాడారు. హరీష్ రావు సూచనల మేరకు నియోజకవర్గంలో పార్టీని ముందుకు నడిపిస్తామని పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలో హరీష్ రావు ఉద్యమ ఒక కెరటంగా తెలంగాణ సాధనలో ముఖ్యపాత్ర పోషించారన్నారు. హరీష్ రావు సంపూర్ణ ఆరోగ్య అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శనం చేయాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోములు, బాలాగౌడ్, గురుమూర్తి గౌడ్, శ్రీనాథ్, సర్పంచులు సురేష్, గంట రాణి సుధీర్, నాయకులు సొంగ పవిత్ర దుర్గయ్య, కాశీనాథ్ రావు, శ్రీనివాస్, కొండల్ రెడ్డి, చంద్రమోహన్ గౌడ్, జగదీష్ చారి, కిరణ్ గౌడ్, నవీన్, సాయి, దినేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా.. ఆహ్లాదం పెంచేలా వేములవాడ బండ్ పార్క్ అభివృద్ధి







-భక్తులకు కనువిందు చేసేలా, ప్రత్యేక ఆకర్షణగా 40 ఫీట్ల మహాశివుడి విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాలు

-త్వరలో అందుబాటులోకి బోటింగ్ సదుపాయం

-రాజన్న పుణ్య క్షేత్రానికి మరింత శోభ.. పర్యాటక రంగానికి ఊతం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -03, తెలంగాణ పత్రిక

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పుణ్య క్షేత్ర ఆధ్యాత్మిక శోభ మరింత వెల్లివిరిసేలా గుడి చెరువు బండ్ పార్క్ పై మహాశివుడి విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాల ఏర్పాటు పూర్తి అయింది.వేములవాడ గుడి చెరువు బండ్ పార్కును భక్తి భావం పెంచేలా.. ఆహ్లాదం.. ఆనందాన్ని పంచేలా వీటీఏడీఏ (వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ) ఆధ్వర్యంలో అందంగా తీర్చిదిద్దుతున్నారు. వేములవాడ దేవస్థానానికి సమీపంలో ఉన్న ఈ బండ్ పార్క్ ను పట్టణ ప్రజలు, ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంతో పాటు, సుందరీకరణ పనులు చేపడుతున్నారు.గుడి చెరువు అభివృద్ధి పనులను గత ఆరు నెలల క్రితం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రణాళిక ప్రకారం చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు ఆధ్యాత్మికత భావం ఉట్టిపడేలా, భక్తి భావం పెంపొందించేలా మహాశివుడి విగ్రహంతో పాటు, సప్తమాత్రికల విగ్రహాలు, అలాగే గుడి చెరువులో బోటింగ్ సదుపాయం ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆలోచన, ఆదేశాల మేరకు పర్యాటక శాఖ అధికారులు బండ్ పార్క్ లో 40 ఫీట్ల ఎత్తైన మహాశివుడి విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాలు ఏర్పాటు చేశారు. గుడి చెరువులో బోటింగ్ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు టెండర్ దశలో ఉన్నాయి. వేగంగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి బోటింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసేందుకు పర్యాటక శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. బోటింగ్ సదుపాయం అందుబాటులోకి వస్తే కుటుంబాలతో వచ్చే భక్తులు, పర్యాటకులకు మరింత వినోదాన్ని అందించడంతో పాటు వేములవాడలో పర్యాటక రంగ అభివృద్ధికి కూడా దోహదపడనుంది.బండ్ పార్క్ లో శివుని విగ్రహం, సప్తమాత్రికల విగ్రహాల ఏర్పాటు, బోటింగ్ సదుపాయం, ఇతర అభివృద్ధి పనులపై పట్టణ ప్రజలు సానుకూల స్పందన వ్యక్తం చేస్తున్నారు.

-ప్రారంభానికి సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

తుది దశకు చేరుకున్న బండ్ పార్క్ మిగతా అభివృద్ధి పనులను పూర్తి చేసి, బోటింగ్ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చి త్వరగా ప్రారంభానికి సిద్ధం చేసేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం వేములవాడ పట్టణంలోని గుడి చెరువు బండ్ పార్క్ ను క్షేత్ర స్థాయిలో సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.నేమ్ బోర్డు, టాయిలెట్లు, ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభానికి సన్నాహాలు చేయాలని సూచించారు.

# తారకరామనగర్ అంగన్వాడి కేంద్రంలో టిహెచ్ఆర్ పంపిణీ కార్యక్రమం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 3

తాటిపల్లి సెక్టార్ తారకరామ నగర్ అంగన్వాడి కేంద్రాలలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ జయప్రద ఆధ్వర్యంలో ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాలలోపు పిల్లలకు బాలామృతం,గుడ్లు పంపిణీ చేయడంతో పాటు,బాలామృతం తప్పనిసరిగా పిల్లలకు తినిపించే ప్రయత్నం చేయాలని,దానిలో ఉన్న పోషక పదార్థాల గురించి అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలకు వారి యొక్క ఆరోగ్యము ,ఆహారం గురించి అవగాహన కల్పించడం తో పాటు అంగన్వాడీ కేంద్రంనకు ప్రతిరోజు వచ్చి భోజనం చేసి అక్కడ ఉన్న పిల్లలతో కొంత సమయం గడపడం ద్వారా వారికి మానసిక ప్రశాంతత లభించునని, నడవడం ద్వారా శారీరక వ్యాయామం చేసినట్లు అవుతుందని తెలియజేశారు. ప్రీస్కూల్ పిల్లలు పై చదువులు నిమిత్తమై వెళ్తున్నారో వారికి విద్యారంభ సర్టిఫికెట్ సిడిపిఓ జయప్రదం చేతుల మీదుగా ఇప్పించారు.ప్రతి నెల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తీసుకుని వచ్చి బరువు, ఎత్తు నమోదు



చేయించడం ద్వారా వారి పోషణస్థితి ఏవిధంగా ఉన్నది తల్లులు తెలుసుకుంటూ,సంపూర్ణ పోషకాహారాన్ని పిల్లలకు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జయప్రద, సూపర్వైజర్ లావణ్య,అంగన్వాడీ టీచర్స్ వనిత , రజిత,వసంత, ఆయా మౌనిక ,గర్భిణీలు, బాలింతలు ,పిల్లలు ,తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలకు అంకితంగా “తెలుగు జాతికి వందనం” గీతం

తెలుగు భాష, సంస్కృతం, చరిత్రను. కీర్తించిన తూముల శ్రీనివాస్

కొత్తగూడెం, జూన్ 3: (తెలంగాణ పత్రిక)

రాజమహేంద్రవరంలో జూన్ 6, 7 తేదీలలో జరగనున్న 7వ ప్రపంచ తెలుగు మహాసభలకు అంకితంగా కవి, గేయరచయిత తూముల శ్రీనివాస్ రచించిన “తెలుగు జాతికి వందనం” గీతం సాహిత్యాభిమానులను ఆకట్టుకుంటోంది. తెలుగు భాష, సంస్కృతి, చరిత్ర, సాహిత్య వారసత్వం, కళలు, శాస్త్రసాంకేతిక రంగాల్లో తెలుగువారి కీర్తి ప్రతిష్ఠలను ఈ గీతంలో ప్రతిబింబించారు. భద్రాచల రామదాసు, అన్నమయ్య, నన్నయ, తిక్కన, పోతన, మొల్ల వంటి మహనీయులను స్మరిస్తూ తెలుగు నేల వైభవాన్ని కీర్తించారు.



గీతంలోని కొన్ని పంక్తులు:

“తెలుగు జాతికి వందనం
మన మాతృభూమికి వందనం
ప్రపంచ ఖ్యాతి గడించిన
ఈ తెలుగు భాషకి వందనం
నిండుగా వెలుగు జాతికి వందనం...”

“రామదాసు, అన్నమయ్య కీర్తనలందించినది ఈ నేల
నన్నయ, తిక్కన, పోతన, మొల్ల కవిరాజులను కన్నది నేల
భరతనాట్యము, కూచిపూడి విశ్వానికి అందించినది ఈ నేల...”

“అక్షరాలనే ఆయుధాలుగా మలచిన వీరులను కన్నది నేల
గురజాడ, శ్రీశ్రీ, గద్దర్, వంగపండులను కన్నది నేల
తెలుగు పాటలతో జనచైతన్యం రగిలించినది ఈ నేల...”

ప్రపంచవ్యాప్తంగా తెలుగు భాష, సంస్కృతికి ఉన్న విశిష్ట స్థానాన్ని గుర్తు చేస్తూ ఈ గీతాన్ని ప్రపంచ తెలుగు మహాసభలకు అంకితం చేస్తున్నట్లు రచయిత తూముల శ్రీనివాస్ తెలిపారు.

## కరెంట్ షాక్‌తో యువకుడి దుర్మరణం

-చండూరు మండలంలో విషాదం

-కళ్ల ముందే కన్నుమూసిన కొడుకు

-కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు



చండూరు తెలంగాణ పత్రిక జూన్ 03

నల్గొండ జిల్లా చండూరు మండలం చొప్పరివారిగూడెంలో బుధవారం విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాక్‌కు గురై చొప్పరి చందు (20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... చందు ప్రమాదవశాత్తు పొలంలో వద్ద ఉన్న విద్యుత్ తీగలను తాకాడు. దీంతో అతడు తీవ్ర విద్యుత్ విఘాతానికి (షాక్) గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు వెంటనే స్పందించి చందును కాపాడేందుకు ప్రయత్నించిన ప్పటికీ ఫలితం లేకపోయింది. కరెంట్ షాక్ తీవ్రత ఎక్కువగా ఉండటంతో చందు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.కంటికి రెప్పలా కాపాడుకుంటూ, చేతికి అందివచ్చిన కొడుకు కళ్ల ముందే ప్రాణాలు కోల్పోవడంతో ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. చందు మరణంతో చొప్పరి వారిగూడెంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

## బోనాల సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి సేవా కార్యక్రమం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -03, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో పోచమ్మ, నల్ల పోచమ్మ, దుర్గమ్మ, మహాలక్ష్మమ్మ బోనాల సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి సేవా కార్యక్రమం నిర్వహించారు.కీర్తిశేషులు ఆవుల అనుమక్కల మల్లయ్య గారు, రాములు గారి స్మారకార్థం గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కార్మికులకు ఒక్కొక్కరికి కోడి, క్వార్టర్ బిస్కెట్ ప్యాకెట్లు తదితర వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆవుల లక్ష్మారెడ్డి, ఆవుల కిషన్, ఆవుల నాగరాజు, కదిరే జలంధర్ తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమం పట్ల గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీల వద్దకే బడి-బాట



**చండూర్ తెలంగాణ పత్రిక జూన్ 3**

నల్లగొండ జిల్లా, చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో ఉదయమే అందరూ ఉపాధి హామీ కూలికి వెళుచున్నందున ఇంటి వద్ద ఎవరూ లేనందునబడిబాట కార్యక్రమంలో భాగంగా (అంగన్వాడి అమ్మబాట తో కలిసి) వారి వద్దకే ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్, వార్డు మెంబర్స్ వెళ్లి బడిబాట యొక్క ఆవశ్యకతను వివరించి వారిని చైతన్య పరచడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మధుమోహన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులో ఉచిత పుస్తకాలు, పౌష్టికాహారం, ఉదయం టిఫిన్ అందించడంతోపాటు ఉత్తమ ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన అందించబడుతుందని అని ఆయన పేర్కొన్నారు. ఉప సర్పంచ్ సహకారంతో ఉదయం, సాయంత్రం రెండు గంటల చొప్పున ఒక టీచర్ ను పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా ఒక టీచర్ ను ఏర్పాటు చేస్తానని ఉప సర్పంచ్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ జెర్రిపోతుల ధనంజయ, బురుకల వసంత,ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుధాకర్, అంగన్వాడి టీచర్స్ సుమలత, శివలీల తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ సైకిల్ డే సందర్భంగా ఘనంగా సైకిల్ ర్యాలీ



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -03, తెలంగాణ పత్రిక**

వరల్డ్ సైకిల్ డే సందర్భంగా ఈరోజు అంబేద్కర్ విగ్రహం నుండి బతుకమ్మ ఘాట్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నాగేశ్వరరావు మరియు వారి బృందం, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఎ. రాందాస్ మరియు వారి సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ ర్యాలీలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే అధిక సంఖ్యలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాలుష్య రహిత వాతావరణాన్ని యువతరానికి అందించడం అందరి బాధ్యత అని అన్నారు.జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఎ. రాందాస్ మాట్లాడుతూ, సుమారు 170 మంది పాల్గొన్న ఈ సైకిల్ ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడిందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకర జీవన విధానం మరియు సైక్లింగ్ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -03, తెలంగాణ పత్రిక**



సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా పోతుగల్లు మండలంలోని ఆవునూరు గూడెం ఉపకేంద్రం, చికోడు ఉపకేంద్రం మరియు లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా టీకాల రికార్డులు, వ్యాధి నిరోధక టీకాల నిల్వలు, మందుల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. టీకాలను నిర్దేశిత కాలవ్యవధిలో, సరైన మోతాదులో అందించాలని సిబ్బందికి సూచించారు. అలాగే 0-5 సంవత్సరాల పిల్లలను భవిష్యత్తులో వచ్చే వ్యాధుల నుంచి రక్షించడంలో వ్యాధి నిరోధక టీకాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.టీకాలు తీసుకున్న తర్వాత స్వల్ప జ్వరం, టీకా వేసిన ప్రదేశంలో ఎర్రబడటం లేదా వాపు వంటి లక్షణాలు కనిపించవచ్చని, ఇవి సాధారణమైనవేనని, సాధారణంగా మూడు రోజులలో తగ్గిపోతాయని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని వివరించారు.అంతేకాకుండా, ఆరోగ్య సిబ్బంది విధుల నిర్వహణలో సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ రజిత సూచించారు.ఈ తనిఖీలలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ అధికారి డాక్టర్ సంపత్ కుమార్, డిప్యూటీ డెమో రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ధాన్యం అన్ లోడింగ్ లో వేగం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ధాన్యం కొనుగోళ్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -03, తెలంగాణ పత్రిక**



అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాంలలో అన్ లోడింగ్ వేగవంతం చేయడం, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసివేశారు.. తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ బుధవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసి ఉన్న బస్తాలను వెంటనే అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాములకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు ఇంకా అవసరమైన గన్ని సంచులు ముందస్తుగా తెప్పించాలని, రైస్ మిల్లుల నుంచి తీసుకోవాలని సూచించారు.కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి వాహనాలు, హమాలీలను అపరెల్ పార్క్ కు పంపించి, అన్ లోడింగ్ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, వాహనాలను ఇతర కేంద్రాలను తరలించాలని సూచించారు.కొనుగోళ్లు వేగంగా చేపట్టి.. మూడు రోజుల్లో పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులను ఆదర్శంగా తీసుకొనే

**-నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీని ప్రారంభించా.**

**-మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**చండూరు తెలంగాణ పత్రిక జూన్ 3**



ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో చండూరు మున్సిపాలిటీ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జన్మదినమును పురస్కరించుకొని 30 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, చండూరు మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కలిమికొండ జనార్ధన్, డిసిఇబి మాజీ డైరెక్టర్ కోడి సుష్మ వెంకన్న హాజరై మాట్లాడుతూ సమాజంలో పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఎవరికి సహాయం చేయాలని ఒక స్పష్టతతో 30 మంది సరియైన పేదలను ఎంపిక చేసుకొని వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. సమాజంలో చాలామందికి డబ్బులు ఉంటాయని, దానం చేసే గుణం చాలా తక్కువ మందికి ఉంటుందని, ఏదో ఒక నెల కాకుండా 30 నెలల నుండి ప్రతి నెల ఒకటవ తేదీన 30 మందికి నిత్యవసర సరుకులు పంచడం అభినందనీయ మని అన్నారు. పనిచేయడానికి శక్తి లేకుండా కుమారులు, కూతుళ్లు లేని ఒంటరి మహిళలే ఎక్కువగా ఉన్నారని, వృద్ధ తల్లిదండ్రుల ఆలనా పాలన చూడడం బిడ్డల బాధ్యత అని గుర్తు చేశారు. చిన్నతనంలో తల్లిదండ్రులు మనల్ని ఏ విధంగా చూశారో, అదే విధంగా మన తల్లిదండ్రులు వృద్ధులు అయ్యాక మనం చూడాలని తెలిపారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా ఫౌండేషన్ 30 నెలలుగా 12 లక్షల రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను, చనిపోయిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని చేస్తూ వస్తుందని తెలిపారు. వేసవికాలంలో చండూరు మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ సెంటర్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, లక్ష్మీ గార్లను ఆదర్శంగా తీసుకొని ఈ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్, కో ఆప్షన్ సభ్యులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బుషిపాక యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల జూన్ 03 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి**



ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి మంచి మార్కులు సాధించిన జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బొల్లి మనస్వి, రాయిళ్ల కృతిక, సింగారపు ప్రసన్నలు, పాఠశాల యాజమాన్యం మరియు గాంధీనగర్ నాయకులతో కలిసి నేడు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్ విద్యాభ్యాసంలో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరత, ముఖ్యంగా అదనపు తరగతి గదులు మరియు మరుగుదొడ్ల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు

# రాష్ట్రంలోని దళిత, గిరిజన జర్నలిస్టుల రక్షణే మా సంకల్పం

**-టీఎస్ఎస్ డబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న**

**కోటగిరి : తెలంగాణ పత్రిక జూన్ 3.**



తెలంగాణ రాష్ట్రంలోని దళిత, గిరిజన జర్నలిస్టుల రక్షణతో పాటు వారి అభివృద్ధి, సంక్షేమమే తమ సంకల్పమని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న వెల్లడించారు. కోటగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి కోటగిరి మండలంలో గల దళిత జర్నలిస్టులతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..... ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా పనిచేస్తూ, సమాజానికి మూల స్థంభమైన జర్నలిస్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రిడిటేషన్ల విషయంలో న్యాయం చేయాలని అన్నారు. చిన్న పత్రికలు, పెద్ద పత్రికలు అనే తేడా చూపకుండా ఆయా పత్రికలలో పని చేసే ప్రతీ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ అందించాలిన్నారు. అదేవిదంగా హెల్త్ కార్డులు, వారి పిల్లల చదువులో పూర్తి శాతం రాయితీ కల్పించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతీ జర్నలిస్టుకు ఇండ్ల స్థలాన్ని అందించి, ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దళిత, గిరిజన జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రత్యేక రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. త్వరలోనే నిజామాబాద్ జిల్లాలో ఉన్న దళిత, గిరిజన జర్నలిస్టులను ఏకం చేసి నిజామాబాద్ జిల్లా ప్రథమ మహాసభను నిర్వహించనున్నట్లు అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేగరి రాములు, గైక్వాడ్ రాము, భీంరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాధికారి రాము ను సన్మానించిన పిఆర్టియు టిఎస్ నాయకులు

**జగిత్యాల జూన్ 03 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా నుండి 126 మంది విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించిన సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము ను సన్మానించిన పిఆర్టియు టిఎస్ నాయకులు 2026 ఎస్ ఎస్ సి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి జగిత్యాల జిల్లాకు చెందిన 126 మంది విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే జగిత్యాల్ జిల్లాను రెండో స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాధికారి కే రామును సన్మానించిన పిఆర్టియు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి



# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

**-భద్రాద్రి గిరిజన విద్యా కళాశాల పూర్వ విద్యార్థుల ఫోరం ఆధ్వర్యంలో కార్యక్రమం**

కొత్తగూడెం, జూన్ 3:(తెలంగాణ పత్రిక)

గిరిజన ప్రాంత విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించి, ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రోత్సహించే ఉద్దేశంతో భద్రాద్రి గిరిజన విద్యా కళాశాల పూర్వ విద్యార్థుల ఫోరం-కొత్తగూడెం ఆధ్వర్యంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఏజెన్సీ ప్రాంత గిరిజన పట్టభద్రుల సంక్షేమం కోసం 2000 సంవత్సరంలో భద్రాచలం ఐటీడీఏ స్థాపించిన గిరిజన విద్యా కళాశాల పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడి సేవలందిస్తున్నారు. కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో స్కూల్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న తారాచంద్, మోహన్‌రావు, శంకర్, నరేష్‌బాబు, నరసింహారావు, శ్రీనివాస్ కబీర్దాస్, నరేంద్రబాబు, మోహన్ తదితరులు




ఫోరంగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఎం.డి. జైనాబ్ (556/600) పాత కొత్తగూడెం, ఎం. ప్రత్యూష (545/600) ఆనందఖని, పి. శ్రీలేఖ (537/600) ఆనందఖని విద్యార్థినులను వారి తల్లిదండ్రులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, డీటీ అంజద్ పాషా, శంకర్‌రావు హాజరై విద్యార్థులను అభినందించారు. పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభుదయాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగదు పురస్కారాలతో పాటు ఫైల్స్, రాత పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పుల్లయ్య, డీటీ అంజద్ పాషా మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి దోహదపడే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు సమాజానికి తిరిగి సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభుదయాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏ ప్రాంతాల్లో పనిచేస్తున్న పూర్వ విద్యార్థులు కూడా విద్యార్థులను ప్రోత్సహించే సంక్షేమ కార్యక్రమాలను చేపట్టేలా కృషి చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛందంగా నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమాన్ని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పూలదండలతో తెలంగాణ తల్లి ముఖం కప్పివేతపై విమర్శలు

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 3:(తెలంగాణ పత్రిక)

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలదండలు సమర్పిస్తూ నివాళులు అర్పించిన నేపథ్యంలో, కొన్ని చోట్ల విగ్రహాల ముఖం పూర్తిగా కనిపించకుండా పూలదండలు కప్పివేయడంపై సామాజిక వర్గాలు, ఉద్యమకారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రామవరం పరిరక్షణ కమిటీ ప్రజా చైతన్య దీప్తి ప్రతినిధులు విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ తల్లి విగ్రహానికి గౌరవప్రదంగా నివాళులు అర్పించాల్సిన సందర్భంలో, అతిగా పూలదండలు అలంకరించడం వల్ల విగ్రహ ముఖం పూర్తిగా కప్పివేయబడిందని పేర్కొన్నారు. ఇది తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, అమరవీరుల త్యాగాలను ప్రతిబింబించే ప్రతీకాత్మక రూపానికి తగిన విధానం కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర



సాధన కోసం జరిగిన ఉద్యమం వెనుక ఉన్న ఆశయాలు, ప్రజల ఆకాంక్షలు, యువత భవిష్యత్తు, సామాజిక న్యాయం వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. కేవలం పూలదండలు సమర్పించడం కాకుండా ఉద్యమ స్ఫూర్తిని ఆచరణలో చూపించడమే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రజల సమస్యలు, ఆశయాలు, అమరవీరుల త్యాగాలను స్మరించుకునే వేదికలుగా ఉండాలని, అలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని వారు కోరారు.

# గిరిజన విద్యా కళాశాల పూర్వ విద్యార్థుల ఫోరం

**-వారి అధ్వర్యంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఘన సన్మానం**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 3

ఏజెన్సీ గిరిజన పట్టభద్రుల సంక్షేమార్థం 2000 సంవత్సరంలో భద్రాచలం ఐటీడీఏ సంస్థ నెలకొల్పిన గిరిజన విద్యా కళాశాల పూర్వ విద్యార్థులు దాదాపు అందరూ సెటిల్ అయ్యారు. కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో స్కూల్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న తారాచంద్, మోహన్ రావు, శంకర్, నరేష్ బాబు, నరసింహారావు, శ్రీనివాస్ కబీర్దాస్, నరేంద్రబాబు, మోహన్ లు ఒక ఫోరంగా ఏర్పడి, కొత్తగూడెం స్థాయిలో గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎండి.జైనాబ్ 556/600 పాత కొత్తగూడెం, ఎం.ప్రత్యూష 545/600 ఆనందఖని, పి. శ్రీలేఖ 537/600



ఆనంద ఖని విద్యార్థినులను వారి తల్లిదండ్రులను కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్య, డిటి అంజద్ పాషా, శంకర్ రావు లు పూర్వ ప్రిన్సిపాల్ గిరిజన బిఈడి కళాశాల డాక్టర్ ప్రభుదయాల్ ఆధ్వర్యంలో బుధవారం న ఘనంగా సన్మానించారు. నగదు పురస్కారంతో పాటు, ఫైల్స్, రాత పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు అందించి, ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను కొనసాగించాలని కోరారు. కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, డిటి లు అంజద్ పాషా, శంకర్ రావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అనేక విద్యార్థులకు ప్రేరణగ నిలిచే ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రెట్టింపు ఉత్సాహంతో మిమ్ములను విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. పూర్వ రాష్ట్ర పరిధిలో గల అన్ని ఐటిడిఏ ప్రాంతాల్లో పనిచేస్తున్న శిష్యులకు ఇదే తరహాలో విద్యార్థులను ప్రోత్సహించేలా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించేలా ప్రోత్సాహిస్తునట్లు పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభుదయాల్ వెల్లడించారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా నిర్వహించడం పట్ల పలువురు గిరిజన ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ మిత్రబృందం పాల్గొన్నారు.

# ఈవీఎంల గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 3

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎంల గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నిర్వహించిన ఈ తనిఖీలో గోడౌన్ భద్రతా ఏర్పాట్లు, ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతా పరిస్థితులను పరిశీలించారు. ముందుగా గోడౌన్ సీల్‌ను పరిశీలించిన కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారుల సమక్షంలో సీల్‌ను తెరిపించి గోడౌన్‌లోకి ప్రవేశించారు. అనంతరం ఈవీఎంలు, వీవీప్యాట్లు భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించి, తనిఖీ అనంతరం తిరిగి గోడౌన్‌కు సీల్ వేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ఈవీఎంల భద్రత విషయంలో అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.





గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, అనుమతి లేనిదే ఎవ్వరినీ లోపలికి అనుమతించరాదని సంబంధిత అధికారులు, భద్రతా సిబ్బందికి ఆదేశించారు. అలాగే సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, నిఘా వ్యవస్థను పరిశీలించారు. తనిఖీ అనంతరం



గోడౌన్ తనిఖీ రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరిండెంట్ రంగ ప్రసాద్, మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ అగర్వాల్, బిజెపి జె. మోహన కృష్ణ, టిఆర్ఎస్ అనుదీప్ ఎస్, అమ్ ఆద్మీ పార్టీ రాంబాబు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్, అశోక్,భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

జగిత్యాల జిల్లా,తెలంగాణ పత్రిక,జూన్ 3

జగిత్యాల జిల్లా కన్నాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ ఆధ్వర్యంలో, పల్స్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సంతోష్ రెడ్డి పాల్గొని రోగులను పరీక్షించి,వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని తగిన మందులను



ఉచితంగా పంపిణీ చేశారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. గ్రామస్థులు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించిన సర్పంచ్‌కు,పల్స్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

**-సిరిసిల్లలో పర్యావరణ క్విజ్ పోటీ**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -03, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్లలోని జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు పర్యావరణ అంశాలపై అవగాహన కల్పించేందుకు పర్యావరణ క్విజ్ పోటీ నిర్వహించారు.విద్యార్థుల్లో వాయు కాలుష్యం, జల కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, శక్తి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ పర్యావరణ పరిజ్ఞానాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు పర్యావరణ పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని, ప్రకృతి వనరుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణహిత జీవన విధానాలను అలవర్చుకోవడం ద్వారా స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి, జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక గీతం విడుదల





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -03, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజల అభిమాన నాయకుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినోత్సవం జూన్ 5న జరగనున్న సందర్భంగా ఆయన సేవలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనియాడుతూ ప్రత్యేక గీతాన్ని రచించి ఆలపించారు.జన్మదినోత్సవ వేడుకలకు ముందుగానే నేడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా ఆ ప్రత్యేక గీతాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాసేవా ప్రస్థానం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే అభినందించారు.పూలదండలతో తెలంగాణ తల్లి ముఖం కప్పివేతపై విమర్శలు.

## పొగాకు రహిత సమాజ నిర్మాణానికి విస్తృత తనిఖీలు





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -03, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో "వరల్డ్ నో టొబాకో డే" సందర్భంగా పొగాకు రహిత, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోట్పా చట్టం--2003 (జూపూూ చాష్-2003) నిబంధనల ప్రకారం పొగాకు ఉత్పత్తుల విక్రయాలు, వినియోగంపై అవగాహన కల్పించారు. పొగాకు, గుట్కా, తంబాకు, బీడీలు వంటి ఉత్పత్తుల వినియోగం వల్ల క్యాన్సర్‌తో పాటు అనేక ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. అలాగే పొగాకు వినియోగం వల్ల చిన్నారుల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు.పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నచిన్న దుకాణాల్లో గుట్కా, పొగాకు, తంబాకు, బీడీలు వంటి ఉత్పత్తులను చిన్నారులకు విక్రయించకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామకృష్ణ, కృష్ణమూర్తి, ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష, ఎస్సై అనిల్ కుమార్, చింతోజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జలబిందెను ఎత్తుకొన్న బుడిగే సతీష్ గౌడ్

-కంఠమహేశ్వరస్వామికి సతీష్‌గౌడ్ మానస దంపతుల అభిషేకం
-బ్రాహ్మణపల్లి లో ఉత్సవాలు ప్రారంభం
-భక్తిశ్రద్ధలతో గౌడకులస్తుల పూజలు



గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 03. (తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్ర పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవెగౌడ కులస్థుల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పండుగలో భాగంగా, మొదటి రోజు బుధవారం ఉదయం గౌడ పురుషులు తెల్లపంచెలు ధరించి, జలబిందెలను ఎత్తుకొని, మంగళహారతుల తో మహిళలు కాటమయ్య ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చక్కెరతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. గురువారం సాయంత్రం ఇంటికి రెండు బోనాలు స్వామివారికి సమర్పించనున్నారు. అలాగే ఇదే రోజు రాత్రి అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహించనున్నారు. శుక్రవారం నాడు సామూహిక వనభోజనాల కార్యక్రమాలు చేపట్టనున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుడిగే సతీష్ గౌడ్ ఇంటి నుంచి ప్రత్యేకంగా జలబిందెను ఎత్తుకొని, స్వామివారి ఆలయంలో సతీష్ గౌడ్ మానస దంపతులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తరలివచ్చి పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 4



చిన్నశంకరంపేట మండల కేంద్రం గాంధీనగర్ కు చెందిన మేకల నరసమ్మ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందగా అంతక్రీయలకు నిమిత్తం రాధిక హాస్పిటల్ తూప్రాన్ వారిచేడాక్టర్ శ్రీధర్ బుధవారం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. వీరి వెంబడ చిప్పకృష్ణ, మేకల శేకులు, శోభ తదితరులున్నారు.

## రూ.1.50 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) మే 4

అనారోగ్యంతో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లబ్ధిదాయలం రూ. 1:50 వేల రూపాయల చెక్కులను బుధవారం బాధితులకు అందించారు. నార్సింగి మండలం శేరిపల్లి, సంకాపూర్, గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆదేశాలనుసారంగా చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హలావత్ మోహన్ నాయక్, మాజీ జెడ్పీటీసీ పోతరాజు రమణ, బాధితులకు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్లు పుల్లారావు, యాదగిరి, సామ్య, తాళ్ల కృష్ణ గౌడ్, భరత్, డాక్టర్ నర్సింలు, అక్బర్, కందరి చిన్నబాబు, ఎన్. నర్సింలు, వార్డు సభ్యులు శివ్వోల లక్ష్మి, చెప్యాల నవనిత, వెంకటేశం, చాకలి భూమయ్య, శివ్వోల చంద్రం, శ్రీనివాస్, తాళ్ల వెంకట్ ఉన్నారు.

## ఎఫ్ టి సి సి ఐ ఎక్సలెన్స్ ఇన్ సి ఎస్ ఆర్ 2026 అవార్డును దక్కించుకున్న 'నవ' లిమిటెడ్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 3




నవ లిమిటెడ్' చేస్తున్న సామాజిక కార్యక్రమాలు (ఆరోగ్యం, విద్య, జీవనోపాదులు ఇతర కార్యక్రమాల) కృషిని గుర్తించి ఈ అవార్డు దక్కిందని వైస్ ప్రెసిడెంట్ యూనిట్ హెడ్, తెలంగాణ ఆపరేషన్, రేర్ అడ్మిరల్ ఎల్వి శరత్ బాబు ( వి) తెలిపారు. ఈ నెల 9వ తారీకున తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఈ అవార్డును హైదరాబాదులో అందుకొనున్నారు.

# నకిలీ విత్తనాల ఆరోపణలు అవాస్తవం

-రైతుల ఘాటు కౌంటర్"

దమ్మపేట తెలంగాణ పత్రిక జూన్ 3

మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఏకులపోతమ్మ తల్లి ఆలయం వద్ద నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో రైతు ధారా ప్రసాద్ శ్రీకర విత్తనాలపై చేసిన ఆరోపణలను మండల రైతులు తీవ్రంగా ఖండించారు. శ్రీకర్ మేజ్ సీడ్ ఆర్గనైజర్ బొబత్తుల శివ నాగరాజుకు మద్దతుగా నిలిచిన రైతులు, తమకు అందించిన శ్రీకర్-161 విత్తనాలలో ఎలాంటి లోపాలు లేవని స్పష్టం చేశారు. 350 ఎకరాల్లో 29 మంది రైతులు ఈ విత్తనాలు సాగు చేయగా, ఒక్క గట్టుగూడెం గ్రామానికి చెందిన ధారా ప్రసాద్ కు మినహా మిగిలిన వారందరికీ మంచి దిగుబడులు వచ్చాయని తెలిపారు సీడ్ పెట్టిన తరువాత దాని ఆలనా పాలన చూడవాల్సిన బాధ్యత రైతు కు ఉంటుందని అన్నారు పంటను గాలికి



వదిలేస్తే దిగుబడి ఎలా వస్తుందని రైతులు ప్రశ్నించారు ఎకరానికి రూ. 60 వేల నుంచి రూ. 70 వేల వరకు పెట్టుబడి అవసరమయ్యే ఫర్టిలైజర్స్ వ్యవసాయంలో బ్యాంకులు కూడా హామీలు అడుగుతున్న సమయంలో, ఎలాంటి పూచీకత్తు లేకుండా చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులకు పెట్టుబడులు అందిస్తున్న ఆర్గనైజర్లను లక్ష్యంగా చేసుకుని తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని రైతులు మండిపడ్డారు. ధారా ప్రసాద్ వంటి వ్యక్తుల



చర్యల వల్ల భవిష్యత్తులో రైతులకు పెట్టుబడి పెట్టేందుకు ఎవరూ ముందుకు రాకపోతే తమ పరిస్థితి ఏమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మోసపురితమైన ఆరోపణలతో రైతులను, ఆర్గనైజర్లను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు, పోలీసులు చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు

## 102 అంబులెన్స్ సేవలపై జిల్లా ఇన్‌చార్జి షేక్ ఇమాంపాషా ఆకస్మిక తనిఖీ

కొత్తగూడ మండల ప్రతినిధి:- జూన్ 03 తెలంగాణ పత్రిక
మహబూబాబాద్ జిల్లా,

ప్రజలకు అత్యవసర వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందేలా చర్యలు చేపడుతున్న నేపథ్యంలో, మహబూబాబాద్ జిల్లా 102 అంబులెన్స్ సేవల జిల్లా ఇన్‌చార్జి షేక్ ఇమాంపాషా, కొత్తగూడ మండల కేంద్రంలో ని 102 అంబులెన్స్ వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా అంబులెన్స్‌లలో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, అత్యవసర మందులు, పరిశుభ్రత, వాహనాల నిర్వహణ, ఇంధన వినియోగం, మైలేజ్, సాంకేతిక పరిస్థితి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే మెయింటెనెన్స్ మేనేజర్‌లు,



పైలట్‌ల పనితీరు, విధి నిర్వహణ తీరు, సేవల అందజేతలో పాటిస్తున్న ప్రమాణాలపై సమగ్రంగా ఆరా తీశారు. ప్రజలకు అత్యవసర సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అంబులెన్స్‌లు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆయన సిబ్బందికి సూచించారు. సేవల నాణ్యత పెంపొందించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి కాల్‌కు వేగంగా స్పందిస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 102 సేవలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని షేక్ ఇమాంపాషా తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడే ఈ అత్యవసర సేవల్లో నిర్లక్ష్యానికి తావు ఉండదని, సేవా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వాహనాల పైలెట్ మహమ్మద్ మూస, ఈసం రాము, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -03, తెలంగాణ పత్రిక

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. వీటీఏడీఏ (వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ) ఆధ్వర్యంలో జరుగుతున్న రాజన్న ఆలయ విస్తరణ, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి, రాజన్న ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు ప్రధాన రహదారి విస్తరణ పనులను బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా పనుల పురోగతిపై ఆర్ అండ్ బీ, మున్సిపల్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పనిని నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం చేపట్టి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అవసరమైతే పనివారి సంఖ్యను పెంచి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాజన్న ఆలయం నుంచి మూల వాగు బ్రిడ్జి వరకు కొనసాగుతున్న ప్రధాన రహదారి విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు త్వరితగ తిన పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే రాజన్న ఆలయం, బద్ది పోచమ్మ ఆలయాల విస్తరణ పను



లు, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, రహదారి విస్తరణ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారో స్పష్టమైన గడువు తేదీలను నిర్ణయించి తెలియజేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, వేములవాడ ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, ఆలయ డిప్యూటీ ఈఓ భాస్కర్ శర్మ, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -03, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కొనరావుపేట మండలం మర్తన్నపేట, కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులను అభినందించిన విప్, వారికి నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే



లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద



కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రోగులకు వైద్య సేవలు సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వా లక్ష్యం

-జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

కామారెడ్డి ,జూన్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాజుక్కల్ నియోజకవర్గ పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ కమిటీ సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు , అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ల్యాబ్ మెడికల్ హెల్త్ కోసం అవసరమైన మందులు మరియు నర్సింగ్ స్టాఫ్ కొరత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. రోగులు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా వైద్య సేవలు పొందేలా అవసర మైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో భాస్కర్ , హాస్పత్రి వైద్యులు, హెచ్ డి ఎస్కమిటీ సభ్యులు, సర్పంచ్, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పుష్కరాలకు అవసరమైన నిధులు సమకూర్చుతాం

**-ఎక్కడ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోండి**
**-పుష్కరాల సమీక్ష సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల జూన్ 03 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి



2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు అవసరమైన నిధులు తీసుకువస్తానని భక్తులకు ఎక్కడ అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలపై జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో పాటు రోడ్లు భవనాల శాఖ అధికారులు, పంచాయతీరాజ్, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం బడ్జెట్ల లో వెయ్యి కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలకు కేటాయించిన పుష్కరాల నిధుల్లో జగిత్యాల జిల్లా రూ.117 .08 కోట్లు కేటాయించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు.మొదటి విడుదల కేటాయించిన నిధుల్లో ధర్మపురిలో అభివృద్ధి పనులకు రూ. 83.07 కోట్లు కోటిలింగాలకు రూ. 34. 01 కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురికి ఇరిగేషన్ శాఖ ద్వారా రూ. 22.02 కోట్లు, రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ. 25.08 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 25.07 కోట్లు, దేవాదాయ శాఖ ద్వారా రూ.10 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కోటిలింగాలకు నీటి పారుదల శాఖ ద్వారా రూ 16.01 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ. 8 కోట్లు దేవాదాయ శాఖ ద్వారా రూ. 10 కోట్లు ట్రైర్ వన్ లో విడుదలైనట్లు మంత్రి వివరించారు. ఇందుకు సంబంధించిన టెండర్లు త్వరలోనే పూర్తి అవుతాయని మంత్రి తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం చేపట్టాల్సిన పనులను అంచనాలు వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఇందుకు సంబంధించిన నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి విడుదలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# విద్యాశాఖ కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ,జూన్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్స్ ఎడ్యుకేషనల్ సెక్రెటరీ, అభినవ్ అభిలాష విద్యా శాఖ సెక్రటరీ యోగితారాణా , డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలిన్, హయ్యర్ ఎడ్యుకేషన్ దేవసేన అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా విద్యాశాఖ అధికారి , జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి లతో కలసి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట" ప్రవేశాల ప్రత్యేక కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు , మోడల్ స్కూళ్లలో విద్యార్థుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల పెంపుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. భవిత కేంద్రాల బలోపేతం, కొత్త ప్రీ-ప్రైమరీ విభాగాల ప్రారంభం, జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పాఠశాలల పునఃప్రారంభం, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. డిజిటల్ విద్యను ప్రోత్సహించేందుకు ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, వంటి వేదికల వినియోగాన్ని పెంచాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ సకాలంలో పంపిణీ చేయడంతో పాటు, సెర్ప్ బృందాల ద్వారా యూనిఫార్ముల కుట్టింపు ,పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో విద్యా కార్యక్రమాల అమలుపై నిరంతర పర్యవేక్షణతో పాటు రోజువారీ పురోగతి సమీక్ష నిర్వహించాలని సమావేశంలో సూచించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించిన

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ,జూన్ 3,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండలం మోడేగాం గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. నిర్మాణాల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి, పనులు వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న లబ్ధిదారురాలు పిల్లి సాయవ్వతో కలెక్టర్ మాట్లాడారు. గతంలో పూరి గుడిసెలో నివసిస్తూ వర్షాలకు తన ఇల్లు కోల్పోయానని, ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు ద్వారా సురక్షితమైన నివాసం కలగబోతుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, తమలాంటి పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కామారెడ్డి జిల్లాను గుడిసెలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రతి కుటుంబానికి సురక్షితమైన గృహం అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లలో పూరి గుడిసెలో ఉన్నవారిని గుర్తించి వారికి ఇళ్లు మంజూరు చేయాలని, ఎక్కడా కూడా పూరి గుడిసెలు కనిపించకూడదని, అధికారులు ప్రతీ గ్రామాన్ని పర్యటించి చర్యలు చేపట్టాలని, గ్రామీణ పేద కుటుంబాల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఐకేపీ ఆధ్వర్యంలో రూ.1.59 కోట్లు 45 లక్షల బ్యాంకు రుణాలను 90 మంది లబ్ధిదారులకు మంజూరు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని, కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడే కార్యకలాపాలను చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, ఎమ్మార్వో సత్యనారాయణ, ఎంపీడీవో, ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.

# జూన్ 7లోగా మొక్కజొన్న సేకరణ పూర్తి చేయాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి ,జూన్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంపద్మాజీవాడి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సదాశివనగర్ మండలం పద్మాజీవాడి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు, రవాణా ప్రక్రియల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రం ద్వారా ఇప్పటివరకు 18,840 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇందులో 15,000 క్వింటాళ్ల మొక్కజొన్నను ఇప్పటికే గోదాములకు తరలించగా, ప్రస్తుతం కేంద్రం వద్ద 3,840 క్వింటాళ్ల మొక్కజొన్న నిల్వ ఉన్నట్లు తెలిపారు. అలాగే కేంద్రంలో ఇంకా 16 మొక్కజొన్న కుప్పలు ఉండగా, వాటి ద్వారా సుమారు 3,000 సంచుల మొక్కజొన్న కొనుగోలు జరిగే అవకాశం ఉందని వివరించారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలు, సూచనలను తెలుసుకున్నారు. జూన్ 7వ తేదీలోగా మొక్కజొన్న సేకరణ ప్రక్రియను పూర్తిచేయాలని డీఎం మార్క్‌ఫెడ్‌ను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర ప్రయోజనాలు పూర్తిగా అందేలా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా సహకార అధికారి (డీసీఓ), డీఎం మార్క్‌ఫెడ్, జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్ఓ), డీఎం (సివిల్ సప్లైస్), తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ అధికారి (ఎంఏఓ), మానిటరింగ్ అధికారి, పీఏసీఎస్ అధ్యక్షులు, సర్పంచ్, వార్డు సభ్యులు, పీఏసీఎస్ కార్యదర్శి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**-కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి**

కామారెడ్డి ,జూన్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)



ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అనేది కేవలం ఒక సంక్షేమ పథకం కాదు లక్షలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలను మార్చిన మహోన్నత పథకం. ఇలాంటి పథకానికి ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమని కామారెడ్డి శాసనసభ్యులు కాటే పల్లి వెంకటరమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి గొప్ప స్థాయికి చేరుకున్నారు. నేడు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. విద్యార్థులపై పెట్టే ప్రతి రూపాయి ఖర్చు కాదు... అది రాష్ట్ర భవిష్యత్తుపై పెట్టుబడి. అందువల్ల ప్రభుత్వం ప్రత్యేక "గ్రీన్ ఛానెల్" ఏర్పాటు చేసి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను అత్యవసర ప్రాతిపదికన వెంటనే విడుదల చేయాలి అని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# అడవుల రక్షణతో వన్యప్రాణుల జీవవైవిద్యానికి రక్షణ

**-ఎఫ్ఆర్ఓ స్నేహలత.**




తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 3.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం ,ఈ-బయ్యారం అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీ చేపట్టామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహలత తెలిపారు. ర్యాలీ సందర్భంగా అటవీశాఖ అధికారులు, సిబ్బంది అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వృక్ష సంపద పెంపుదలపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ అడవులు ప్రకృతి సమతుల్యతకు మూలాధారమని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. అటవీ సంపదను కాపాడటం ద్వారా వన్యప్రాణులు, జీవ వైవిధ్యం రక్షించబడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు మాధవి, వెంకటేశ్వర్లు, అటవీశాఖ సిబ్బంది పాల్గొని పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీకి స్థానిక ప్రజలు కూడా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆటవిశాఖ సిబ్బంది, ఎఫ్బిఓ లు పాల్గొన్నారు.

# దోమకొండ లోటిబి ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ నరసయ్య



కామారెడ్డి , జూన్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

టిబి ముక్తుభారత్ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో బుధవారం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ఐరేని నర్సయ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ శ్యాం కుమార్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహకారంతో ఛాతి పరీక్షలు నిర్వహించారు. 119 మందికి పరీక్షలు నిర్వహించారు. సంపూర్ణ సురక్ష కేంద్రం, లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రమీల, సూపర్వైజర్ ప్రేమలత, ఎంపీహెచ్‌ఏలు సునీత, సంజీవి, సుధా, ఎస్ ఎస్ కే అవుట్ రిచ్ వర్కర్ కృష్ణమూర్తి, లింకు వర్కర్ బాలకిషన్, ఎక్రే మేనేజర్ దత్తాద్రి, ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్, వార్డు సభ్యులు, దోమకొండ ఏ , బి ఆరోగ్య ఉప కేంద్రాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

-డిప్యూటీ మేయర్ లలిత కుమారి, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాస్, చీకటి కార్తీక్



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 3

11 మంది లబ్ధిదారులకు 5 లక్షల విలువైన చెక్కులు పంపిణి

నిరుపేద కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని డిప్యూటీ మేయర్ లలితా కుమారి, పాల్వంచ సోసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఇటీవల కాలంలో పలు అనారోగ్య కారణాలతో ప్రయివేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన వారికి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాంరెడ్డి సిఫారసు ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన సుమారు 5 లక్షల విలువ గల చెక్కులను 11మంది లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని ప్రజలు ఇలానే ఆదరిస్తే భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలు ఆర్థికంగా అభివృద్ధికి తోడుగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ కొండా వెంకన్న, యర్రంశెట్టి ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 3

ఎంపీ నిధులతో మంజూరైన అంగన్వాడి శాశ్వత భవన నిర్మాణం కోసం బుధవారం మండలంలోని మడూర్ గ్రామంలో సర్పంచ్ దివ్య లింగం గౌడ్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని చిన్నారులు, గర్భిణీలు బాలింతలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో అంగన్వాడీ భవన నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఎంపీ రఘునందన్ రావు గ్రామాభివృద్ధికి సహకరిస్తూ ఈ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల చల్లటి వాతావరణంలో విద్య, పోషకాహారం ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సంబంధితఅధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో వినయ్, జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ,లు పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి కి నిధుల మంజూర కొరకు వినతి



ఇల్లందు నియోజకవర్గం (తెలంగాణ పత్రిక) జూన్ 3

రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ సచివాలయంలో బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ శ్రీమతి దొడ్డ కిరణ్ మిత్ర వైస్ చైర్మన్ పెండ్యాల రాజు కాంగ్రెస్ నాయకులు దొడ్డ డానియల్ కలిసి ఇల్లందు మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయగలరని అలాగే మున్సిపాలిటీలో పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబంలో ఒకరు ఉద్యోగం ఇప్పించగలరని గలరని కోరారు

# ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన బాధితురాలికి బడే నాగజ్యోతి జగదీష్ ఆర్థిక సహాయం

మంగపేట, జూన్ 03 (తెలంగాణ పత్రిక):

మండల పరిధిలోని మల్లూరు గ్రామంలో ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయి సర్వస్వం కోల్పోయిన కోడలి తిరుపతమ్మ కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి-జగదీష్ బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను కలిసి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ధైర్యం చెప్పి, తమ వంతు సహాయంగా తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ... నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతమ్మ ఇల్లు కాలిపోవడం అత్యంత



బాధాకరమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితురాలికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు, ప్రభుత్వం తరపున తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ పరంగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంగపేట మండల మాజీ అధ్యక్షులు కుదుముల లక్ష్మి నారాయణ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, ఏటూరునాగారం మాజీ సర్పంచ్ ఈసం రాంమూర్తి, బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు కొమరం సిద్దు, యూత్ నాయకులు గౌని రమేష్, ముప్పారాపు సందీప్, నాగ, ఏడుకొండలు, గౌరి శంకర్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని

-వెల్దుర్తి మండల బిజెపి కన్వీనర్ బాలా గౌడ్

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్03 (తెలంగాణ పత్రిక):

ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించిందని బీజేపీ మండల కన్వీనర్ బాలగౌడ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రజలను నమ్మించి ఓట్లు పొందిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ప్రజా సమస్యలను గాలికొదిలేశారని ఆయన ఆరోపించారు.ముఖ్యంగా రైతుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోవడం లేదని బాలగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో పంటలు, ధాన్యం నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. రైతులకు ఇచ్చిన రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధర, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, మహిళలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వెనుకబడిందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు కనిపించే విధంగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రచారాలకే పరిమితమైందని బాలగౌడ్ ఆరోపించారు. రైతులు, కూలీలు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే స్పందించి హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రైతు వ్యతిరేక విధానాలను బీజేపీ ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతుందని బాలగౌడ్



స్పష్టం చేశారు. “ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు. ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారు” -- బీజేపీ మండల కన్వీనర్ బాలగౌడ్.

# జనహృదయనేత మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు

మెదక్ జిల్లా-చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 3

తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ మాజీమంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు 54వ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ స్వతంత్ర కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. చిన్న శంకరంపేట మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు, అనంతరం నాయకులు మాట్లాడుతూ, ఆయన నిండు నూరేళ్ల



ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వతంత్ర కుమార్ గౌడ్, మల్లుపల్లి సర్పంచ్ ఇమ్మడి నరేష్, శ్రీనివాస్ రెడ్డి, పడాల శ్రీనివాస్, హేమచంద్రము, బొట్టుయాదగిరి,వెంకటేష్, బాచుపల్లి యాదగిరి, తీగుళ్లస్వామి, దయానంద్, రమేష్ నాయక్, వేణు గౌడ్ ,పరశురాం నాయక్, సుధాకర్ నాయక్, గొల్ల రాజు, శ్రీనివాస్ గౌడ్, అత్తిలి నాగరాజు, పోతరాజు రాజు, నవీన్, ఆకాష్,బైండ్ల రాజకుమార్, గోపాల్ నాయక్, వెంకటేష్, కుమార్, శేఖర్, ఇమ్రాన్, బందెల సుధాకర్, కుమ్మరీ ప్రవీణ్, కుమ్మరి రమేష్, గట్ల నరేష్, సాజిద్ , తదితరులు పాల్గొన్నారు

# మురుగు కాలువల సమస్యలు పరిష్కరిస్తాం - సర్పంచ్






-బంజారా కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమ నిర్వహణ

తెలంగాణ పత్రిక/దమ్మపేట(జూన్ 03)

లి గ్రామ పంచాయతీ 3, 4 వ వార్డులలో వర్షాకాలం దృష్ట్యా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలలో భాగంగా సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు బుధవారం కార్యదర్శి బండి అనంత కుమార్, 4వ వార్డు సభ్యులు మరియు ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, 3 వ వార్డు సభ్యులు ధర్మసోతు పద్మ, నరేష్ తో కలిసి వీధి వీధిన తిరిగారు. ముఖ్యంగా సిమెంట్ రోడ్ల పై నీరు నిలిచే ప్రదేశాలను గుర్తించి తీసుకోవాల్సిన చర్యలు, మురుగునీటి కాలువలలో అడ్డుగా వేసిన వాటిని తొలగించాలి అని సంబంధింత ఇంటి యజమానులకు తెలియజేస్తూ, సిమెంట్ రోడ్డు అంచుకు డ్రైనేజ్ పై కంచెలు వేసినవారికి తొలగించాలి అని, పాడుబడ్డ ఇండ్లలో నుండి పాములు వస్తున్నాయి అని వచ్చిన పిర్యాదులు మేరకు శిథిలావస్థలో ఉన్న ఇండ్లను తొలగించాలి అని, ఖాళీ ఇండ్ల స్థలాలలో చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించాలి అని, మురుగు నీరు వెళ్ళకుండా ఇండ్ల ముందు ర్యాంప్ లు తీయాలి అని, పెన్షన్ రానివారు అప్లై చేసుకోవాలని, పెన్షన్ తీసుకునే వారు లైవ్ ఫోటో దిగాలి అని తెలియజేశారు. తదనంతరం బంజారా కాలనీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన పిల్లలను మన ఊరి బడిలోనే చదివిద్దాం అంటూ, ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫాం, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం మరియు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం చదువుతో పాటు ప్రతీరోజు హోమ్ వర్క్, ఎఫ్.ఎ, ఎస్.ఎ పరీక్షలు నిర్వహించబడతాయి అని విద్యార్థుల తల్లిదండ్రులకు స్థానికులకు ఉపాధ్యాయులు తెలియచేయగా సర్పంచ్ ప్రభుత్వ పథకాలు అందే వారు తప్పనిసరిగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి అని అవగాహన కల్పించారు. తదనంతరం నెమలిపేట ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, చిన్నశెట్టి ముక్తేశ్వరావు, సిబ్బంది పగడాల గోపి, కాకాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ

**-పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలి**
**-నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**
**-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,**

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్03 (తెలంగాణ పత్రిక):
మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, బుధవారం కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధుల నిర్వహణ, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే





ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బీట్ వ్యవస్థ అమలు, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఎస్పీ, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని, సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐ మోహినొద్దీన్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా హరీశ్ రావు జన్మదిన వేడుకలు





**-రక్తదాన శిబిరాల నిర్వహణ..75 యూనిట్ల రక్త దానం**
**-ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

నంగునూరు, జూన్ 3(తెలంగాణ పత్రిక):
మాజీ మంత్రి, సిద్దిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేకులు కోసి మిఠాయిలు పంచి పెట్టారు. ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రక్త దాన శిబిరాలు నిర్వహించారు. నంగునూరు మండలం కోనాయిపల్లిలోని కేసీఆర్ సెంటిమెంట్ దేవాలయమైన శ్రీ వెంకటేశ్వరా లయంలో ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ తాజా మాజీ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, సిద్ధిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వేముల వెంకట రెడ్డి, మాజీ ఎంపీపీలు దువ్వల మల్లయ్య, జాప శ్రీకాంత రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రేకులపల్లి సంతోష్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు చౌడుచర్ల జయపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సిరికొండ మణి, రంగు రాజు, బెదురు తిరుపతి, కోల శ్రీధర్ గౌడ్, అనగోని పరశురాములు, ఏటి పరమేశ్వర్, మాయోజు చక్రపాణి, తిప్పని నాగేందర్, పాకాల శ్రీనివాస్, వీర్యానాయక్, నిమ్మ శ్రీనివాస రెడ్డి, వేణుచక్రవర్తి, అయిలయ్య, ఈ భిక్షపతి నాయక్, సుండు పరశురాములు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేకు కోసి సీట్లు పంచిపెట్టారు. నర్మెట, నంగునూరు, రాంపూర్, రాజగోపాలపేట, గట్లమల్యాల గ్రామాలలో కేకు కట్ చేశారు. నంగునూరు, రాజగోపాలపేట, గట్లమల్యాల గ్రామాలోని ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాంపూర్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో హరీశ్ రావు అభిమానులు 21 యూనిట్ల రక్తాన్ని ఇచ్చారు. ఈ రక్త యూనిట్లను మిత్ర బ్లడ్ బ్యాంక్ కు అప్పగించారు. రాజగోపాల పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో మొత్తం 54 యూనిట్ల రక్తాన్ని ఇచ్చారు.

# కొత్తగూడలో ఉద్రిక్తత, హై అలర్ట్







**-పోరు కేక" తుడుం దెబ్బ సభకు భారీ పోలీస్ బందోబస్తు**
**-డీఎస్పీలు: 6,?సీఐలు: 18,?ఎస్సైలు: 39,?పోలీస్ కానిస్టేబుళ్లు: 560**

కొత్తగూడ మండల ప్రతినిధి:- జూన్ 03. (తెలంగాణ పత్రిక):-
మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన "పోరు కేక" తుడుం దెబ్బ మహా బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సభ ఒక నిర్దిష్ట వర్గానికి సంబంధించినది కావడంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు, డీఎస్పీ తిరుపతి రావు పర్యవేక్షణలో, భారీ పోలీసు బలగాలను కొత్తగూడ మండల కేంద్రంలో మోహరించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఉన్నత అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సభ కోసం నియమించిన సిబ్బంది వివరాలు ఇలా ఉన్నాయి: డీఎస్పీలు: 6.?సీఐలు: 1?18..ఎస్సైలు: 39 ?పోలీస్ కానిస్టేబుళ్లు: 560, అధికారుల సమీక్షా సమావేశం. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ శబరిష్, డీఎస్పీ తిరుపతి రావు ఆధ్వర్యంలో, పోలీసు అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సభ విజయవంతంగా, ప్రశాంతంగా ముగిసేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరిష్ స్పష్టం చేస్తూ, "ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంచామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు

## కేసీఆర్‌కు అండగా నిలిచిన నిబద్ధత గల నాయకుడు హరీష్ రావు: దాస్యం వినయ్ భాస్కర్



వరంగల్ ఉమ్మడి జిల్లా బ్యూరో 3 జూన్ తెలంగాణ పత్రిక
మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభ ఉప పక్ష నేత, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, కేసీఆర్ వెన్నంటి నిబద్ధతతో నడిచిన నిజమైన గులాబీ సైనికుడు హరీష్ రావు అని పేర్కొన్నారు. పార్టీ కోసం, కార్యకర్తల కోసం నిరంతరం శ్రమించే నాయకుడిగా ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ ఉద్యమం నుంచి పార్టీ బలోపేతం వరకు ప్రతి దశలో హరీష్ రావు కీలక పాత్ర పోషించారని అన్నారు. ట్రబుల్ షూటర్‌గా పేరుగాంచిన ఆయన, పార్టీకి వెన్నెముకలా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని చెప్పారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. హరీష్ రావు జన్మదిన వేడుకలను నియోజకవర్గం అంతటా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి టి యు సి ఐ యూనియన్ కృతజ్ఞతలు

ప్రతిజ్ఞ దినపత్రిక మే 3 ఇల్లెందు నియోజకవర్గం
తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ టియుసిఐ అనుబంధం ఆధ్వర్యంలో ఇల్లందు ఎల్లన్న విజ్ఞాన భవన్లో మున్సిపల్ పర్మినెంట్ కార్మికుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి యూనియన్



జిల్లా కార్యదర్శి యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ పిల్లని మున్సిపాలిటీలో పనిచేస్తున్న పరిశుద్య కార్మికులు ఇటీవల కొత్తగూడెం పాల్వంచకు బదిలీ చేశారు యూనియన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి కార్మికుల ఆరోగ్య ఇతర సమస్యల విషయంలో విజ్ఞప్తి చేయడం వలన కలెక్టర్ సానుకూలంగా స్పందించి బదిలీలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు కార్మికుల పక్షాన కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాణి రమణ యశోద అరుణ కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మొద్దులగూడెంలో త్రాగునీటి కష్టాలు తీర్చిన వార్డు సభ్యులు బుబత్తుల శివ నాగరాజు



దమ్మపేట తెలంగాణ పత్రిక జూన్ 3
మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో నివసిస్తున్న ప్రజలు గత కొన్ని రోజులుగా ఇక్కడి త్రాగునీటి మోటార్ పంపు పాడవటంతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం వార్డు సభ్యులు బుబత్తుల శివ నాగరాజు దృష్టికి వచ్చింది. సమస్య తీవ్రతను తెలుసుకున్న శివ నాగరాజు వెంటనే స్పందించి, బుధవారం పాత మోటారు స్థానంలో కొత్త మోటారును తెప్పించి, పంచాయతీ సిబ్బందితో దగ్గరుండి అమర్చారు. మోటార్ పునరుద్ధరణ జరగడంతో నీటి సరఫరా యధావిధిగా సాగింది. చాలా రోజుల నుంచి పడుతున్న నీటి కష్టాలు తీరడంతో స్థానిక గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి, తమకు తాగునీటి ఇబ్బంది లేకుండా చేసిన వార్డు సభ్యులు బుబత్తుల శివ నాగరాజు కి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బేతం రుక్మిణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావు రఘు, దొడ్డ లక్ష్మణరావు, ఈడ వెంకట్రావు, నక్క అప్పారావు, దొడ్డ నరేష్, మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# బూర్జువా పార్టీలలో బలైపోతున్న గిరిజన నాయకులు

-రాజకీయ ఆశలు, ఆర్థిక నష్టాలు
-వ్యాసకర్త: బస్కి నాయక్

ఖమ్మం బ్యూరో జూన్ 3 తెలంగాణ పత్రిక



ఖమ్మం నగరం: గిరిజన సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం అవసరం. కానీ నేటి రాజకీయ వ్యవస్థలో గిరిజన నాయకత్వం అభివృద్ధి చెందడం కంటే, రాజకీయ ఆశల వలలో చిక్కుకుని ఆర్థికంగా, మానసికంగా దెబ్బతింటున్న పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయాలు ప్రజాసేవకు మార్గం కావాలి. కానీ అనేక సందర్భాల్లో అవి కొందరు నాయకుల జీవితాలను, కుటుంబాలను సంక్షోభంలోకి నెట్టే వ్యసనంగా మారు తున్నాయి. ఒక నియోజక వర్గంలో ఒకే పార్టీలో మూడు, నాలుగు వర్గాలు ఉండటం ఇప్పుడు సాధారణ విషయమైంది. ప్రతి వర్గం తమ నాయకుడే రేపటి ఎమ్మెల్యే అని నమ్ముతుంది. ఆ నమ్మకంతో నాయకులు ఐదు సంవత్సరాలు ప్రజల మధ్య తిరుగుతారు. చావులకు, కర్మలకు, పెళ్లిళ్లకు, సామాజిక కార్యక్రమాలకు హాజరవుతారు. వైద్య సహాయం, విద్యా సహాయం, దానధర్మాలు చేస్తారు. సమావేశాలు నిర్వహిస్తారు. అనుచరులను పోషిస్తారు. తమ ఆర్థిక స్థోమతను మించి ఖర్చు చేస్తారు. అనేక మంది గిరిజన నాయకులు ప్రజాసేవ పేరుతో ప్రారంభించిన ప్రయాణాన్ని చివరకు టికెట్ రాజకీయాల కోసం ఖర్చుల పోటీగా మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. లక్షలు, కోట్లు ఖర్చు చేస్తూ చివరికి టికెట్ వస్తుందనే ఆశతో సంవత్సరాలు గడుపు తారు. వారి అనుచరులు కూడా అదే ఆశతో సమయం, డబ్బు, శ్రమ వెచ్చిస్తారు. అంతే కాదు, కొంతమంది నాయకులు పార్టీ ఫండ్‌లు,కార్యక్రమాలు, సమావేశాలు, ఎన్నికల సన్నాహకాలు, ఇతర రాజకీయ కార్య కలాపాల పేర్లతో పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేస్తుంటారు. టికెట్ లేదా పదవి రూపంలో భవిష్యత్తులో లాభం వస్తుందనే ఆశతో ఆ ఖర్చులను భరిస్తారు. అయితే టికెట్ రాని పరిస్థితిలో ఆ డబ్బులు తిరిగి రావు. నాయకులు ఖర్చు చేసిన డబ్బు గోడకు వేసిన సున్నంలా మిగిలి పోతుంది. ఎన్నికల సమయం రాగానే ఐదు సంవత్సరాలు ప్రజల మధ్య కష్టపడిన నాయకు లను పక్కన పెట్టి, చివరి క్షణంలో వేరొకరికి టికెట్ ఇవ్వడం జరుగు తుంది. స్థానికంగా పని చేయని వ్యక్తులు కూడా రాజకీయ లాబీయింగ్, ఆర్థిక బలం లేదా ఇతర కారణా లతో టికెట్ సాధించుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఫలితంగా సంవత్సరాల శ్రమ ఒక్క నిర్ణయంతో విలువ కోల్పో తుంది. ఈ పరిస్థితి కేవలం రాజకీయ పరాజయం కాదు. ఇది ఆర్థిక, మానసిక, కుటుంబ సంక్షోభాలకు కూడా కారణమవు తోంది. అప్పులు చేసి రాజ కీయాలు చేసిన నాయకులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. కొందరు తమ ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తోంది. కుటుంబాల్లో కలహాలు మొదలవు తున్నాయి. భార్యా భర్తల మధ్య విభేదాలు పెరుగు తున్నాయి. కొంతమంది కుటుంబ సభ్యులు రాజకీయాల కారణంగా దూరమవు తున్నారు. మరింత ఆందోళనకర విషయం ఏమిటంటే టికెట్ వస్తుందనే ఆశతో జీవితాన్ని అంకితం చేసిన కొందరు నాయకులు చివరికి తీవ్ర నిరాశకు గురవుతున్నారు. రాజకీయ భవిష్యత్తు కోల్పోయామని భావించి మానసికంగా కుంగి పోతున్నారు. కొన్ని సందర్భాల్లో తీవ్ర నిరాశ, అవమానం, ఆర్థిక ఒత్తిళ్లను తట్టుకోలేక జీవితాలనే కోల్పోయిన ఘటనలు కూడా సమాజంలో చర్చకు వచ్చాయి. ఇది వ్యక్తిగత విషాదం మాత్రమే కాదు, రాజకీయ వ్యవస్థ వైఫల్యానికి కూడా సంకేతం. గిరిజన సమాజం ఇప్పటికే విద్య, ఉపాధి, భూమి హక్కులు, ఆరోగ్యం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. అలాంటి సమయంలో గిరిజన నాయకులు కోట్ల రూపాయలను టికెట్ రాజకీయాల కోసం ఖర్చు చేయడం సమాజానికి ఉపయోగకరం కాదు. గిరిజన నాయకత్వం వ్యక్తిగత పదవుల కోసం కాకుండా జాతి అభివృద్ధి కోసం పనిచేసినప్పుడే దానికి చరిత్రలో స్థానం ఉంటుంది. గిరిజన రాజకీయాల అసలు లక్ష్యం “జల్, జంగల్, జమీన్”, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కావాలి; వ్యక్తిగత టికెట్లు, పదవులు కాదు. నేటి రాజకీయ వ్యవస్థలో డబ్బు, లాబీయింగ్, వర్గ రాజకీయాలు పెరుగు తున్నాయని పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ విశ్లేషకులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాలు సిద్ధాంతాల కంటే ఖర్చుల పోటీగా మారితే ప్రజాస్వామ్యం బలహీన పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రజాస్వామ్యం బల పడాలంటే పార్టీలలో అంతర్గత ప్రజా స్వామ్యం పెరగాలి. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత ఉండాలి. స్థానికంగా కష్టపడి పనిచేసిన నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలి. గిరిజన నాయకులను కేవలం ఓట్ల సమీకరణ కోసం ఉపయో గించుకునే ధోరణి మారాలి. రాజకీయాలు పెట్టుబడి కాదు. ప్రజాసేవ ఒక వ్యాపారం కాదు. టికెట్ కోసం ఆస్తులు అమ్ము కోవడం, అప్పులు చేయడం, కుటుంబాలను నిర్లక్ష్యం చేయడం నాయకత్వానికి గుర్తు కాదు. గిరిజన నాయకులు తమ జీవితాలను కుటుంబాలను భవిష్యత్తును రాజకీయ ఆశల బలి పీఠంపై ఉంచ కుండా జాగ్రత్త పడాలి. పదవులు శాశ్వతం కావు. కానీ సమాజం కోసం చేసిన సేవ, ప్రజల గుండెల్లో సంపాదించిన గౌరవం మాత్రం శాశ్వతం.

# మనసమస్యలకుమనమే కారణం ఇతరులనునిందించ కూడదు

-లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి,జూన్3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కుమ్మరి చేసిన కుండలు ఎలాగైతే ఏదో ఒక రోజు పగిలిపోతాయో,అలాగే పుట్టిన వారందరూ ఏదో ఒక రోజు మరణిస్తారు. ఈ లోకంలో మరణంనుంచి తప్పించుకొనే మార్గం ఏదీ లేదు.జీవులకువృద్ధాప్యం, మరణం తప్పవు. ఎందుకంటే అది జీవుల స్వభావం. పండిన పండ్లు చెట్టు నుంచిరాలిపోవడం ఎంత అనివార్యమో, పు ట్టిన జీవికి మరణం కూడా అంతే అనివార్యం. అందరూ ఈ ప్రపంచం నుంచి వెళ్ళిపోవలసిందే. ఎందుకంటే మృత్యువు అన్ని జీవరాసులకూ చివ రిదశ.మరణం నుంచి జీవులను ఎవరూ కాపాడ లేరు. ఎంత సన్నిహిత అనుబంధంఉన్నాబంధు వులు వారిని రక్షించలేరు. జంతువులను చంపి విక్ర యించే వ్యక్తి ఆ జంతువును తన ఆధీనంలోకితీసు కున్నట్టు మృత్యువు జీవులను తననియంత్రణలోకి తీసుకుంటుంది.నిరంతరం సౌభాగ్యంతో జీవించా లనే మానవుల ఆకాంక్ష.. దురాశేసత్యమేమిటంటే..మనిషినూరేళ్ళుబతికినా, ఏ రోజు మరణిస్తాడో ఎవ రికీ తెలీదు. తన బంధు మిత్రులను వదిలేసి ఒం టరిగా వెళ్ళిపోతాడు. ఈ అనుబంధాలన్నీఅదృశ్యమైపోతాయి.జీవులకు సంబంధించిన ఈ సహజ వాస్తవికతను మానవులు అర్థం చేసుకోవాలి. అయి తేఈసూక్ష్మాన్నితెలుసుకొని కలత చెందకూడదు. తమ వారి నిష్క్రమణల గురించిరోదించడంకూడా వ్యర్థం. ఇలాంటి నిరర్థక మైన రోదనల వల్ల శాంతి లభించదుసరికదామరింత దుఃఖం పుడుతుంది. దానివల్లశరీరంబలహీన పడుతుంది. మరణించినవారు తిరిగిరారు. కానీ ఇలా విలపించడం ద్వా రా జీవుడు తననుతాను బాధించుకుంటాడు. వారి విలాపంమరణించినవారికి కూడా సహాయపడదు. తెలివైనవాడువృద్ధాప్యం, మరణాల భయం నుంచి తప్పించుకొనేఉపాయాన్నిఅన్వేషిస్తాడు. ఆనందాన్ని కోరుకొనే వ్యక్తి శోక, విలాపాలకుదూరంగాఉం డాలి. మనస్సు నుంచి దుఃఖాన్ని శాశ్వతంగా తొలగించాలి. మనస్సును ప్రశాంతంగామార్చుకోవాలి.విషయాసక్తికి దాసు డైనవాడు దుఃఖాన్ని అధిగ మించలేడు. పైగా శాంతి లేనిజీవితాన్నిగడుపుతాడు.లేనిది ఉన్నదని భ్రమ పడే మిథ్యా జ్ఞానమే మృ త్యువు. సమ్యక్ జ్ఞానమే అమృతం. ప్రపంచంలోని పరిణామశీలత మృత్యువును సూచిస్తున్నది. మృ త్యువు అంటే ప్రమాదం, అజ్ఞానం. చాలామంది మృత్యువునుచూసిభయపడతారు. కానీ సత్య సా క్షాత్కారంకలగకపోవడం వల్లేఆభయంకలుగుతుంది.అజ్ఞానులు ఒక మృత్యువు నుంచి మరో మృత్యువుకుప్రయాణిస్తూ ఉంటారు. జ్ఞాని మృ త్యువుకు అతీతుడు. అజ్ఞానికిక్షణక్షణ ంమృత్యువేచంచలమైన మనస్సే మృత్యువు. సమ్యక్ జ్ఞానం వల్ల మృత్యు భయం పోతుంది. సత్స్వరూపమైన అమృతత్వం సిద్ధిస్తుంది. ఆ అమృత త్వమే శాశ్వత సత్యం.ఈ కాలంలో మనుషులందరూ రోజూ చేసే ప్రయత్నం.తమ సమస్యలు గట్టెక్కడానికే. ఉదయాన్నే లేచి,ముందుగాదేవుణ్ణితలచుకోవడానికి బదులు తమ సమస్యలను స్మరిస్తారు. ఇంట్లో ఏదైనా వేడుకకుఏర్పాట్లు చేస్తున్నట్టయితే ఈ పని జరగలేదు, ఆ పని జరగలేదు, ఇంకా ఆ పనులు మిగిలేఉన్నాయ్అనుకుంటారు. ప్రపంచంలో పెద్ద పెద్దవాళ్ళు కూడా తమ సమస్యలనుఈవిధంగానే స్మరించుకుంటారు. ఇక పూట గడవని వ్యక్తికి ఆకలి వేస్తే తిండి ఎలా దొరుకుతుంది? అనేది సమస్య.ఈ సమస్యలన్నీ మన సమయంమొత్తాన్ని తినేస్తున్నాయి. ఇంతకీ ఈ సమస్యలుఎక్కణ్ణించి వచ్చాయి? భగవంతుడే ఈసమస్యలనుసృష్టించాడని అనుకొనేవాళ్ళు చా లామంది ఉంటారు. కానీ మనిషిసతమతమయ్యే సమస్యలన్నీ అతను సృష్టించుకున్నవే.ఇది ని జంగాశుభవార్తే.ఎందుకంటే భగవంతుడే వాటిని సృష్టించి ఉంటే వాటి నుంచిబయటపడడంచాలాకష్ట మయ్యేది. ఎవరైనా వందేళ్ళు బతికితే ఎన్ని రోజులవుతుంది? కేవలం 36,500 రోజులు మా త్రమే. ఈ జీవితమనే రైలు బండి తనదైన శైలిలో పోతూ ఉంటుంది. ఏదో ఒక రోజు ఆ రైలు నుంచి మనం దిగిపోవలసిందే. కానీ ఇప్పటివరకూ మీరు జీవించిన కాలంలో మీరేం నేర్చుకున్నారు? ఏం గు ర్తించారు? మిమ్మల్ని మీ రు గుర్తించారామీరెవరు? మీరు ఎవరనే సంగతి పూర్తిగాఅర్థంచేసు కోన ప్పుడు మీ జీవితంలో ఆనందంఎక్కడుంటుంది చాలామంది ‘శాంతి’ అంటే ఏమిటని అడుగుతూ ఉంటారు. తన సమ స్యలన్నీ తొలగిపోతే శాంతి చేకూరుతుందని మనిషి భావిస్తాడు. పిల్లాడు త ప్పిపోయి, దుఃఖంతో విల విలలాడుతున్న తల్లిని.. మీకుశాంతిఎలాలభిస్తుంది?” అని అడిగితే నా బి డ్డదొరికితేశాంతికలుగుతుంది”అంటుంది.అలాగే నిరుద్యోగితనకుఉద్యోగం దొరికితేశాంతిదొరుకుతుందంటాడు. కానీ ఒక్క విషయంగుర్తుంచుకోండి.ఏదై తేమీకుసుఖాన్నికలిగిస్తుందనిఈనాడుభావిస్తున్నారో, అదే రేపుమీదుఃఖానికి కారణం అవుతుంది. ఈవిషయంలోనాలాంటివారుచేసేదిఒకటే.మిమ్మల్ని మీకు పరిచయం చెయ్యడం. తద్వారా మీకు లభించిన ‘జీవితం’ అనే ఈ అవకాశం గు రించి మీరు స్వయంగా అర్థం చేసుకోవచ్చు. అప్పుడు జీవించి ఉన్న కాలంలో ఏంచేయాలనేది స్వయంగా నిర్ణయంతీసు కోగలరు. మీలోపలే ఉన్న అసలైనశాంతినిస్వయంగాఅనుభూతిచెందినప్పుడు మాత్రమే మీ జీవితం సస్యశ్యామలం అవు తుం ది. అలా జరిగితే జీవితంలో ఎన్నటికీ సమస్యలు రావా? అంటే వస్తాయి. కానీసమస్యలు ఎదురైనప్పటికీ వాటినుం చి బయటపడే మార్గాన్ని మీరు కనుక్కోగలరు

# టియుడబ్ల్యూజే(ఐజేయు) నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక

మండల అధ్యక్షుడుగా ఎస్కే రసూల్, మండల ప్రధాన కార్యదర్శిగా దర్శనం రాంబాబు

మాడుగులపల్లి//నల్గొండ//జూన్ 3:(తెలంగాణ పత్రిక):




మాడుగులపల్లి మండలం జర్నలిజం రంగంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. నకిరేకల్ పట్టణంలోని వినాయక బ్యాంక్వెట్ హాలులో జరిగిన టీయూడబ్ల్యూజే - ఐజేయు జిల్లా మహాసభలో మాడుగులపల్లి మండలం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర అధ్యక్షుడు వీరహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ సమక్షంలో జిల్లా ఎన్నికల జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రకటించారు టీయూడబ్ల్యూజే (ఐజేయు)నూతన సారథులను అధికారికంగా ప్రకటించారు. ?ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు మాడుగుల పల్లి అధ్యక్షుడు షేక్ రసూల్. ప్రధాన కార్యదర్శిగా దర్శనం రాంబాబు,? ఉపఅధ్యక్షులు పి నాగరాజు, పి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు సైదులు, సురేందర్, రవి, రాజు, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎస్కే రసూ ల్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఐజేయు సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, క్షేత్రస్థాయిలో విలేకరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై నిరంతరం పోరాడతామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, కాలాతీతమవుతున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని, యూనియన్ అండదండలతో ప్రతి జర్నలిస్టుకు భరోసా కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.? ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, సంఘం నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు.

# ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర విధానాలు భారాలన్నీ వెంటనే ఉపసంహరించాలి

-కార్పొరేట్లకు కోట్ల వరాలు. సామాన్యులకు పన్నుల భారం
-శేరిలింగంపల్లి తహసిల్దార్‌కు ఎంసీపీఐ(యు) వినతిపత్రం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూన్ 03,(తెలంగాణ పత్రిక)

దేశ ప్రజలు నిరుద్యోగం, పెరిగిపోతున్న ధరలు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ సామాన్య ప్రజలపై మోయలేని ఆర్థిక భారాలు మోపుతోందని ఎంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ తీవ్రంగా ఆక్షేపించింది. ప్రజలపై విధిస్తున్న అన్ని రకాల భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటీ దేశవ్యాప్త పిలుపులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో కార్యదర్శి మైదంశెట్టి రమేష్ నేతృత్వంలో శేరిలింగంపల్లి మండల తహసిల్దార్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మైదంశెట్టి రమేష్ మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం ప్రమాదకర స్థాయికి చేరుకుందని, యువత ఉద్యోగాల కోసం నిరాశలో కూరుకుపోతుండగా కేంద్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకుండా కార్పొరేట్ శక్తులకు అండగా నిలుస్తోందని విమర్శించారు.



పెరుగుతున్న ధరలు, ఇంధన వ్యయాలు, విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు కారణంగా రవాణా ఖర్చులు పెరిగి ప్రతి వస్తువు ధరపై ప్రభావం పడుతోందని, ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ప్రజలపై ఇది మరింత భారంగా మారిందని పేర్కొన్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెడుతున్నాయి” అని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల పేదలు మరింత పేదరికంలోకి, మధ్యతరగతి మరింత ఆర్థిక కష్టాల్లోకి నెట్టబడుతోందని ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనబెట్టి కార్పొరేట్ లాభాలకే ప్రాధాన్యత ఇవ్వడం దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం చైతన్యవంతులై ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు పల్లె మురళి, అంగడి పుష్ప, శివాని తదితరులు పాల్గొన్నారు.

# నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

తెలంగాణ పత్రిక పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 3.

పినపాక మండలంలోని సీతారాంపురం, గ్రామ పంచాయతీలో రూ.12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘనంగా ప్రారంభించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, మహిళలు మరియు చిన్నారుల సమక్షంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు మెరుగైన విద్య, పోషకాహారం మరియు ప్రాథమిక సదుపాయాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. అంగన్‌వాడీ భవనం నిర్మాణం ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్యం, విద్య మరియు సంక్షేమం విషయంలో



ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ కుమార్, పి ఆర్ ఏ ఈ వంశీ, ఆర్ ఐ లు శ్యాంసుందర్, రమేష్, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన నామ బ్రదర్స్ ను అభినందించిన

**-ఎమ్మెల్యే బిఎల్ఆర్**

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 3:(తెలంగాణ పత్రిక):-

బాప్టిస్ట్ చర్చ్, బంగారుగడ్డ, మిర్యాలగూడ సంఘ సభ్యులైన శ్రీమతి నామ జాషువ, వసంత కుమారులు నామ క్లేమెంట్, నామ క్లేమ్మి ఈ ఏడాది ఫిబ్రవరి 2న గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో 22 దేశాల నుండి 2000 మంది విద్యార్థులు గంటపాటు కీబోర్డ్ ఆగకుండా వాయించారు. ఈ పోటీలో 777విద్యార్థులు అర్హత సాధించారు. ఈ పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరచడంలో గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించారు. "హల్లెల్



మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన శుభ సందర్భముగా మే 29, 2026న గచ్చిబౌలి, హైదరాబాద్ లో విక్టరీ ఆడిటోరియం ప్రాంగణంలో స్కూల్ వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి గిన్నిస్ 'అచీవర్స్ మీట్' నిర్వహించి సర్టిఫికెట్స్, మెడల్స్ అందచేశారు. మిర్యాలగూడ స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఈ చిన్నారులు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించడం మిర్యాలగూడకు గర్వకారణం అని అభినందించి ఇలాంటి రికార్డులు మరెన్నో సాధించాలని ప్రోత్సహించారు. పాస్టర్ డాక్టర్ రెవరెండ్ వై. నతానియేలు సంఘ సభ్యులు, ఎంసీసీడబ్ల్యూఏ అధ్యక్షులు ముండ్లగిరి కాంతయ్య, కార్యదర్శి చిలుక విద్యాసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్ని సంఘముల సంఘ కాపరలు మరియు క్రైస్తవ సంఘ పెద్దలందరు ఈ చిన్నారులకు అభినందనలు తెలియచేసారు.

# వేములపల్లి మండల టీయూ డబ్ల్యూజే-ఐజేయు నూతన కార్యవర్గం ఎన్నిక

**-మండలఅధ్యక్షుడిగా షేక్ మౌలాలి,ప్రధానకార్యదర్శి:తండు వెంకటేశ్వర్లు,కోశాధికారి: ముండ్ల కళ్యాణ్ యాదవ్,**

వేములపల్లి జూన్ 3(తెలంగాణ పత్రిక ):-

?నకిరేకల్ పట్టణంలోని వినాయక బ్యాంక్వెట్ హాల్ లోజరిగినటీయూడబ్ల్యూజే- ఐజేయు నల్లగొండ జిల్లామహా సభలో వేములపల్లి మండల నూతనకార్యవర్గాన్నిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.? ఈఎన్నికల ప్రక్రియను రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ప్రధానకార్య దర్శి రాంనారాయణ, జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణా రెడ్డి, ప్రధానకార్యద ర్శికలిమేల నాగయ్య పర్యవేక్షించారు. వేములపల్లిమండలనూతన సారథులనుజిల్లా మహాసభ లోఅధికారికంగాప్రకటించారు. వేములపల్లి మండల



అధ్యక్షుడు:షేక్ మౌలాలి, ప్రధాన కార్యదర్శి:తండు వెంకటేశ్వర్లు, కోశాధికారి ముండ్ల కళ్యాణ్ యాదవ్,ఉపాధ్యక్షులు వంగాల వెంకటేష్, పుట్టల నాగయ్య, ప్రధాన కార్యదర్శి తండు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు హరిప్రసాద్, ముండ్ల లింగయ్య యాదవ్, లు ఏకగ్రీవంగాఎన్నికైయ్యారు.?ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు షేక్ మౌలాలి మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. టియూడబ్ల్యూజే -ఐజేయు యూనియన్ ను మరింత బలోపేతంచేస్తూ,క్షేత్రస్థాయిలోవిలేకరులుఎదుర్కొంటున్న ఇబ్బందులపై నిరంతరం పోరాడతామని ఆయన పేర్కొన్నారు. కాలాతీతమవుతున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడిపెంచుతామని, యూనియన్ అండదండలతో ప్రతి జర్నలిస్టుకుభరోసాకల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు ,యూనియన్ నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతుంది

**- ధాన్యాన్ని గన్నిలలో నింపి టార్పాలిన్ కప్పి ఉంచాలని రైతులకు సూచన**

**- జిల్లా కలెక్టర్ కె.హైమవతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , జూన్ 02 (తెలంగాణ పత్రిక):

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని... ఒకపక్క ప్రణాళికతో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం దిగుమతి చేస్తున్నమని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. మంగళవారం సాయంత్రం కొండపాక మండలంలోని ఆధునిక వ్యవసాయ మార్కెట్ గోదాం, కొమురవెల్లి మండలం లెనిన్ నగర్ గ్రామ పరిధిలో గల నందిని కాటన్ ఇండస్ట్రీస్, చేర్యాల పట్టణంలోని ఆధునిక మార్కెట్ కమిటీ గోదాం లో ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని దిగుమతిలో జాప్యం అవుతున్నందున ఒక పక్క



ప్రణాళికతో ఆయా మండలాల వారిగా గోదాంలు, స్థానిక మిల్లులలో దిగుమతి చేస్తున్నట్లు తెలిపారు. కొండపాక గోధుమలు కొండపాక మండలంలోని గ్రామాలు, లెనిన్ నగర్ గోదాంలో కొమురవెల్లి మండల గ్రామాలు, చేర్యాల ఏఎంసిలో చేర్యాల మండలం సంబంధించిన గ్రామాల ధాన్యం దిగుమతి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా దిగుమతి ప్రాంతాల్లో ఎక్కువ మంది లేబర్ మరియు ఎక్కువ పాయింట్లు అన్లోడ్ అయ్యేలా చూడాలని స్థానిక



అధికారులను ఆదేశించారు. నేడు, రేపు వాతావరణ శాఖ అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ జారీ చేసిందని తద్వారా కేంద్రాల్లో ధాన్యాన్ని గన్నిలలో నింపి టార్పాలిన్ తప్పనిసరిగా కప్పి ఉంచాలని రైతులకు సూచించారు. రెవెన్యూ, ఏపీఎం ఇతర శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం దిగుమతి చేయాలని ఆదేశించారు.

# బడిబాట కార్యక్రమం పై అవగాహన

**-మండల విద్యాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు**

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 3.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మండల విద్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయ బృందం కలసి విద్యార్థిని విద్యార్థులతో చెరువు వద్దకు వెళ్లి ఉపాధి హామీ కూలీలతో బడిబాట కార్యక్రమం పై అవగాహన సదస్సును కల్పిస్తూ ఉపాధి హామీ కూలీలకు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రతిజ్ఞ చేయించారు.తమ పిల్లలను గుర్తింపు పొందిన ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు కోరారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యభ్యాసాన్ని నేర్పే ఉపాధ్యాయులు ప్రతిభావంతులు కలిగిన వారు



ఉంటారని వారికి సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు పొంది స్థిరపడ్డారని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు తల్లిదండ్రుల కోరికల నెరవేరుస్తూ పాఠశాల ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలను సంపాదించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభాను గుర్తించి కార్పొరేట్ పాఠశాలల చదువును దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువును నేర్పడం జరుగుతుందన్నారు. చదువుతోపాటు క్రీడాల్లో విద్యార్థులకు ప్రోత్సవాన్ని నింపుతూ మండల స్థాయిలో జిల్లా స్థాయిలో క్రీడలను ఆడే విధంగా శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుప్పల గంగారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు సంతోష్ ప్రశాంత్ వినోద్ కుమార్ వినీల కిషన్ విజయ్ విశాల్ ఫీల్డ్ అసిస్టెంట్ వడిత్య నారాయణ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడి ఇంట్లో ఏసీబీ సోదాలు

హైదరాబాద్: జూన్ 03 తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ మరియు సూర్యాపేట తో సహా మొత్తం 15 ప్రాంతాల్లో ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న అడిషనల్ ఎస్పీ భుజంగరావు,అతని బంధువుల ఇళ్లలో బుధవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించడం కలకలం రేపుతున్నాయి.రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు,హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో సోదాలు మొదలు పెట్టారు.ఈ సోదాలు బుధవారం సాయంత్రం వరకు కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది.సూర్యాపేటలోనూ ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు.ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు కీలక నిందితుడిగా ఉండి అరెస్ట్ కాబడి జ్యుడిషియల్ రిమాండ్‌కు వెళ్లి ప్రస్తుతం సస్పెండ్ లో ఉన్న విషయం తెలిసిందే.పోలీస్ శాఖలో పనిచేసిన సమయంలో భారీగా ఆస్తులు కూడబెట్టారనే అభియోగం నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో 15 చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి పాటుపడండి

**-సర్పంచులు, కార్యదర్శులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



మానకొండూరు జూన్ 3(తెలంగాణ పత్రిక ):-

రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హితవు పలికారు.బుధవారం మానకొండూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలను పరిమితం చేయాలన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తాగు లేదన్నారు. పంచాయతీల అభివృద్ధి సర్పంచుల లక్ష్యం కావాలన్నారు. సర్పంచులు ఏ పార్టీ వారైనప్పటికీ అభివృద్ధి విషయంలో తన వద్దకు వస్తే తప్పకుండా తోడ్పాటునందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విస్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజాప్రతినిధులపై ఆశలు పెట్టుకుంటారని, వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సేవలందించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ కవ్వంపల్లి కోరారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, క్లోరినేషన్, రోడ్ల అభివృద్ధి, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి ఆయన కోరారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని, గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటించడం ద్వారా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. సమావేశంలో మండల అభివృద్ధి అధికారి వీవీ వరలక్ష్మి, మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావుతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

కట్టంగూర్, జూన్ 3(తెలంగాణ పత్రిక ):-

లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మండలకేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మీరాసాబ్ గూడెం గ్రామానికి చెందిన దివంగత ఎరుకలి నరసింహ, రాములుల జ్ఞాపకార్థం నరేష్ రమ్య దంపతులు 200 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను చూసి తన తాత తండ్రి పేరు మీద అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్ మాట్లాడుతూ తమ క్లబ్ విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మొదటి స్థానంలో నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యక్షులు కల్లూరు వెంకటేశ్వర్లు, క్లబ్ సభ్యులు రాపోలు వెంకటేశ్వర్లు, గోశిక ఉమాపతి, ఆకుల సోమేశ్వర్, శ్రీపాద నందకుమార్, మాధగోని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇదేం బాధ్యతారాహిత్యం?

-బడిబాట ఫ్లెక్సీ పై మాజీ సీఎం. కేసీఆర్ ఫొటోలు..

-అధికారులకు కనీస స్పృహ లేదా?




కొత్తగూడ మండల ప్రతినిధి:- జూన్ 03.(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం లోని పెగడపల్లిలో జరిగిన ఘటన చూస్తుంటే?, అధికారులకు ప్రభుత్వం మీద, బాధ్యతల మీద ఎంత నిర్లక్ష్యం ఉందో? అర్థమవుతోంది. ?ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాల్సిన అధికారులకే, ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి ఎవరో? తెలియని స్థితిలో ఉండటం సిగ్గుచేటు!. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బడిబాట' కార్యక్రమంలో, గత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఫ్లెక్సీలను వాడటం అంటే.. ఇది అధికారుల పనితీరుకు పరాకాష్ట?. ?ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ, ప్రజల సొమ్ముతో పాత ఫ్లెక్సీలు కడుతూ, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తున్న ఇలాంటి బాధ్యతా రాహిత్యమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ విశ్లేషకులు, కొత్తగూడ గ్రామ ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు ఇకనైనా నిద్రమత్తు వదిలి బాధ్యతగా పనిచేస్తారా? లేక ఇలాగే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తారా? అనేది ప్రభుత్వ విద్యాశాఖ ఉన్నతాధికారులు పని తీరుపై కూడా ఆధారపడి ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# వాజేడు మండల నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోకు శాలువా సన్మానం

-సమాచార హక్కు వికాస సమితి ములుగు జిల్లా అధ్యక్షులు.. సర్వేశ్వరావు -సరిత




వాజేడు తెలంగాణ పత్రిక ప్రతినిధి కీసరి ప్రసాదు జూన్ 03.(తెలంగాణ పత్రిక):

వాజేడు, జూన్ 3 వాజేడు మండల ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారిని సమాచార హక్కు వికాస సమితి ములుగు జిల్లా అధ్యక్షులు సర్వేశ్వరరావు, మండల్ ఉమెన్ ప్రెసిడెంట్ సరిత మరియు మండలు కో ఆర్డినేటర్ సురేష్ కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సమాచార హక్కు చట్టం - రెండో అప్పీల్ విచారణ.... పేరూరు గ్రామ పంచాయతీకి సంబంధించిన కొన్ని అంశాలపై సమాచార కోసం దరఖాస్తు చేయగా ఫలితం లేక పోవడంతో తాము కోరిన సమాచారంపై మొదటి అప్పీలు చేసినా అధికారులు సరైన స్పందన చూపలేదని, దీంతో తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించగా .దీనిని విచారణకు స్వీకరించిన రాష్ట్ర సమాచార కమిషన్, ఈ నెల జూన్ 15,ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని సమాచార కమిషన్ కార్యాలయంలో ఈ విచారణకు సంబంధిత ప్రజా సమాచార అధికారులు పంచాయతీ కార్యదర్శి మరియు మొదటి అప్పీలేట్ అధికారులు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలు జారీ అయ్యాయిఅని విచారణ సమయంలో అధికారులు తమ వద్ద ఉన్న సమాచారం, దానికి సంబంధించిన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుందని . ఒకవేళ సమాచారం ఇవ్వకపోవడానికి కారణాలుంటే, వాటిని అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని కమిషన్ స్పష్టం చేసిందని తెలిపార్ణు

# పర్యటన పార్కులు, కుంటలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 3 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బుధవారం నాడు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో పర్యటించారు. బాబుల్ రెడ్డి నగర్‌లోని నరసభాయ్ కుంట ప్రాంతాన్ని స్థానికులతో కలిసి ఎమ్మెల్యే , జోనల్ కమిషనర్ పరిశీలించారు. కుంటను త్వరలోనే సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు . డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్లతో కలిసి టిఎన్‌జీఓస్ కాలనీలోని పార్కును ఎమ్మెల్యే సందర్శించారు. కాలనీలో కొనసాగుతున్న పార్కు సుందరీకరణ పనులను పర్యవేక్షించారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే ధ్యేయంగా ఈ సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పెరగాలి

-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 3

ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగేలా తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్య, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించిన అంశాలపై బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో వివిధ కోర్సుల వారీగా అందుబాటులో ఉన్న సీట్లను పూర్తిస్థాయిలో భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు కొత్తగా ప్రవేశపెట్టిన కోర్సులను సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని




సమర్థవంతంగా అమలు చేస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని, తల్లిదండ్రులను ప్రత్యక్షంగా కలుసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా సదుపాయాలు తదితర అంశాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పరిశుభ్రతతో పాటు ఇతర కనీస మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఐడీఓసీ లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నుండి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్, ఐటీఐలు, ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో చేరేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు సైదులు, సతీష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీలోజిపల్లిలో ఘనంగా పోచమ్మ, నల్లపోచమ్మ, మహాలక్ష్మి, దుర్గమ్మ బోనాల జాతర

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్-03 (తెలంగాణ పత్రిక):

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో బుధవారం రోజున పోచమ్మ, నల్లపోచమ్మ, మహాలక్ష్మి, దుర్గమ్మ అమ్మవార్ల బోనాల జాతరను గ్రామ మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. బైండ్ల డప్పు సప్పుల నడుమ గ్రామ వీధుల గుండా ఘనంగా ఊరేగింపు నిర్వహించి ఆలయం వరకు వెళ్లారు. అనంతరం పోచమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు



పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ మహిళలు, గ్రామస్తులు అమ్మవారిని పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద అభివృద్ధి



చెందాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుకన్య సమృద్ధి స్కీమ్‌లో రూ.50 లక్షలు పొందాలంటే ఏడాదికి ఎంత పెట్టుబడి పెట్టాలి?

తెలంగాణ పత్రిక ప్రతినిధి జూన్ 03

బాలికకు 10 సంవత్సరాల వయస్సు రాకముందే తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు ఆమె పేరు మీద సుకన్య సమృద్ధి ఖాతాను తెరవవచ్చు. ఖాతా తెరిచిన తేదీ నుండి 15 సంవత్సరాల వరకు పెట్టుబడులు కొనసాగవచ్చు. అయితే 21.. కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలలో అతి ముఖ్యమైనది సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్). ఆడపిల్లల కోసం ఉన్న ప్రముఖ పెట్టుబడి పథకాలలో ఒకటి. ఈ చిన్న పొదుపు పథకాన్ని ప్రత్యేకంగా ఆడపిల్లల కోసం రూపొందించారు. అలాగే ఇది ప్రస్తుతం సంవత్సరానికి 8.2% వడ్డీ రేటును, వార్షికంగా చక్రవడ్డీ పద్ధతిలో అందిస్తుంది. ఒకవేళ ఆడపిల్ల తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజనలో తమ వార్షిక డిపాజిట్ల పూర్తి పరిమితిని క్రమం తప్పకుండా పెట్టుబడిగా పెడితే, వారు ఆ ఆడపిల్ల చదువు లేదా వివాహం కోసం ఉపయోగపడే గణనీయమైన మొత్తాన్ని సృష్టించగలరు




**సుకన్య సమృద్ధి యోజన వివరాలు:**

సుకన్య సమృద్ధి యోజన నిబంధనల ప్రకారం.. బాలికకు 10 సంవత్సరాల వయస్సు రాకముందే తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు ఆమె పేరు మీద ఖాతాను తెరవవచ్చు. ఖాతా తెరిచిన తేదీ నుండి 15 సంవత్సరాల వరకు పెట్టుబడులు కొనసాగవచ్చు. అయితే 21 సంవత్సరాల తర్వాత ఖాతా మెచ్యూర్ అవుతుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 250 కాగా, గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు పెట్టవచ్చు. ప్రస్తుత వడ్డీ రేట్ల విధానం ప్రకారం.. సుకన్య సమృద్ధి యోజనలో ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 50,000, రూ. 1 లక్ష, రూ. 1.5 లక్షల పెట్టుబడులు దీర్ఘకాలంలో ఎలా వృద్ధి చెందవచ్చో తెలుసుకుందాం.రూ.50 లక్షల నిధిని ఏర్పాటు చేయవచ్చా..?

ఒకవేళ తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజనలో 15 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం రూ. 50,000 పెట్టుబడి పెడితే, వారు పెట్టే మొత్తం పెట్టుబడి రూ. 7.5 లక్షలు అవుతుంది. ప్రస్తుత వార్షిక 8.2% వడ్డీ రేటు ప్రకారం, 21 సంవత్సరాల తర్వాత మెచ్యూరిటీ కార్పస్ రూ.23.94 లక్షలకు పైగా పెరగవచ్చు. ఈ సుకన్య సమృద్ధి పథకంలో మీరు 15 సంవత్సరాల పాటు పెట్టుబడి పెడతారు. కానీ మెచ్యూరిటీ కాలం 21 సంవత్సరాలు కాబట్టి, మీరు పెట్టుబడి పెట్టకుండానే మరో 6 సంవత్సరాల పాటు చక్రవడ్డీని పొందుతారు.

**ఏడాదికి రూ.1 లక్ష జమ చేస్తే రూ.50 లక్షలు పొందవచ్చా?**

ప్రతి ఆర్థిక సంవత్సరానికి రూ.1 లక్ష డిపాజిట్ x 15 సంవత్సరాలు = రూ. 15 లక్షల డిపాజిట్. ప్రస్తుత ఈ పథకంలో వడ్డీ రేటు ప్రకారం 21 సంవత్సరాల తర్వాత మెచ్యూరిటీ కార్పస్ సుమారు రూ.47 లక్షలకు పైగా పెరగవచ్చు.

**ఏడాదికి రూ.1.5 లక్షలు జమ చేస్తే..**

ప్రతి ఆర్థిక సంవత్సరానికి రూ.1.5 లక్షల డిపాజిట్ x 15 సంవత్సరాలు = రూ. 22.5 లక్షల డిపాజిట్. ప్రస్తుత 8.2% వడ్డీ రేటు ప్రకారం, 21 సంవత్సరాల తర్వాత మెచ్యూరిటీ మొత్తం సుమారుగా రూ. 71 లక్షల వరకు పెరగవచ్చు. సుకన్య సమృద్ధి యోజన కింద పన్ను ప్రయోజనాలు ఆఆఆ (ఎగ్జెంప్ట్-ఎగ్జెంప్ట్-ఎగ్జెంప్ట్) పన్ను హోదాను కూడా అందిస్తాయి. పాత పన్ను విధానంలోని సెక్షన్ 80జ కింద పెట్టుబడులు మినహాయింపుకు అర్హత పొందుతాయి. సంపాదించిన వడ్డీ పన్ను రహితం. మెచ్యూరిటీ రాబడి కూడా పన్ను రహితం.

**ఖాతా తెరవడానికి ఆడపిల్ల సంరక్షకుడి ఆధార్ అవసరమా?**

ఆధార్‌ను ప్రాథమిక గుర్తింపు పత్రంగా ఉపయోగించి ఈ పథకం ఖాతాను తెరవవచ్చు. సంరక్షకునికి ఆధార్ నంబరు కేటాయించనట్లయితే సుకన్య సమృద్ధి ఖాతాను తెరవడానికి ఆధార్ నమోదు నంబరు, రుజువును అందించవచ్చు. కానీ ఖాతాదారుడు ఖాతా తెరిచిన తేదీ నుండి ఆరు నెలలలోపు అనుసంధానం కోసం ఆధార్‌ను సమర్పించాల్సి ఉంటుంది. ఖాతా తెరిచిన తేదీ నుండి ఆరు నెలలలోపు ఆధార్ సమర్పించనట్లయితే, అతను తన ఆధార్ కార్డు నంబరును సమర్పించేంత వరకు ఆ ఖాతా పనిచేయదు.

**అకౌంట్ ఎలా ఓపెన్ చేయాలి?**

సుకన్య సమృద్ధి యోజన ఖాతాను మీకు సమీపంలోని పోస్టాఫీసులో లేదా ప్రభుత్వ/ ప్రైవేటు బ్యాంకుల్లో తెరవచ్చు. ఆడపిల్ల పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, తల్లిదండ్రులు/సంరక్షకుల గుర్తింపు కార్డు, పాన్ కార్డు అవసరం. అలాగే బాలిక, తల్లిదండ్రుల పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు ఇవ్వాల్సి ఉంటుంది. దరఖాస్తుతో పాటు కనీస డిపాజిట్ మొత్తం రూ.250 చెల్లించాలి. ఈ పథకంలో మదుపు చేయడం ద్వారా ఏటా రూ.1.50 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందవచ్చు. మెచ్యూరిటీ మొత్తంపైనా ఎలాంటి ఆదాయపు పన్ను ఉండదు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143